News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.ckwnewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in


సంపుటి : 02 | సంచిక :364 | ఖమ్మం | సోమవారం ఫిబ్రవరి 17, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## సమయం లేదు.. సమన్వయంతో పనిచేయండి

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై చంద్రబాబు టెలికాన్ఫరెన్స్

- కూటమి అభ్యర్థులు గెలిచి తీరాలి
- ఉభయ గోదావరి, కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు
- ఫిబ్రవరి 27న పోలింగ్... మార్చి 3న ఓట్ల లెక్కింపు
- నేతలకు చంద్రబాబు దిశానిర్దేశం



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు ఎక్కువ సమయం లేదని, మూడు పార్టీల నాయకులు సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. ప్రతి ఎన్నికా పరీక్ష లాంటిదేనని కూటమి అభ్యర్థులు గెలిచి తీరాలన్నారు. ఉమ్మడి గుంటూరు, కృష్ణా, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కూటమి నేతలతో చంద్రబాబు ఆదివారం టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా టెలిగ్రాం బాట్‌లో క్యాంపెయినింగ్ వివరాలు నమోదు చేయని వారి పేర్లు చదివి వినిపించారు. వివరాల్ని ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలన్నారు. "ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు రోజూ పనిచేస్తున్నాం. వ్యవస్థల్ని గాడిలో పెట్టి అభివృద్ధి, సంక్షేమం ప్రారంభించాం. బ్రాండ్ ఏపీతో పెట్టుబడులు

వివరాలు 2లో..



# ఏసీ గదులు దాటి వెళ్లట్లేదు

- క్షేత్రస్థాయిలో పనిచేయాలంటున్నా కొందరు అధికారులు వినట్లేదు
- అసంతృప్తిగా ఉంది.. వారి తీరు మారాలి
- నిబద్ధతతోనే గుర్తింపు వస్తుంది: సీఎం రేవంత్‌రెడ్డి
- విశ్రాంత ఐఏఎస్ గోపాలక్రిష్ణనాయుడి స్వీయచరిత్ర పుస్తకావిష్కరణ

"నాయకులు వస్తుంటారు.. పోతుంటారు. ఏళ్ల పాటు సేవలందించే ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ.. జనం ప్రయోజనాల కోసం ఆలోచనలు చేయాల్సిన అవసరం ఉంది" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. నోట్‌ఫైల్ సిద్ధం చేయడానికే పరిమితం కాకుండా రాజకీయ నాయకుల ప్రతి ఆలోచన, ప్రకటనలో మంచి చెడులను విశ్లేషించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. 'లైఫ్ ఆఫ్ ఎ కర్మయోగి - మెమోయిర్ ఆఫ్ ఎ సివిల్ సర్వెంట్' పేరిట విశ్రాంత ఐఏఎస్ గోపాలక్రిష్ణనాయుడు రచించిన స్వీయచరిత్ర పుస్తకాన్ని ఆదివారం

వివరాలు 2లో..



## హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై ట్రాఫిక్ ఆంక్షలు



సూర్యాపేట: పెద్దగట్టు జాతర మొదలైన క్రమంలో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. విజయవాడ-హైదరాబాద్ హైవేపై ఆంక్షలు విధించడంతో ప్రయాణికులు గమనించాలని పోలీసులు సూచించారు. హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్లే వాహనాలను నార్కెట్‌పల్లి, నల్గొండ, కోదాడ మీదుగా

వివరాలు 2లో..

## 'గ్రోక్3'ని మించింది ఈ భూమ్మీద లేదు

- ఇప్పటికే గ్రోక్ ఏఐ మోడల్ తీసుకువచ్చిన ఎక్స్‌ఏఐ
- మంగళవారం నుంచి గ్రోక్3 అందుబాటులోకి వస్తుందన్న మస్క్
- మరింత ఆసక్తికరంగా మారనున్న ఏఐ రేసు

వివరాలు 2లో..



## బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్.. వెలవెలబోతున్న చికెన్ సెంటర్లు

- వారం రోజులుగా ఇదే పరిస్థితి అంటూ వ్యాపారుల ఆవేదన
- అమ్మకాలు పడిపోయినా రేటు మాత్రం తగ్గని వైనం
- మటన్, చేపలకు పెరిగిన డిమాండ్




బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్ తో తెలంగాణలో చికెన్ అమ్మకాలు పడిపోయాయి. ఆదివారం పూట కిటకిటలాడే చికెన్ సెంటర్లు ఈ రోజు మాత్రం వెలవెలబోతున్నాయి. అయినప్పటికీ చికెన్ ధరలు మాత్రం తగ్గకపోవడం గమనార్హం. ప్రతీ ఆదివారం బిజీబిజీగా గడిపే చికెన్ సెంటర్ వ్యాపారులు ఈ వారం ఖాళీగా కనిపిస్తున్నారు. గడిచిన వారం రోజులుగా ఇదే పరిస్థితి నెలకొందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బర్డ్ ఫ్లూ భయంతో జనం చికెన్ తినడానికి ధైర్యం చేయడంలేదు. ఆదివారం కావడంతో మటన్, చేపలు కొనుగోలు చేస్తున్నారు.


ప్రజల్లో బర్డ్ ఫ్లూ భయం పెరుగుతున్నా చికెన్ ధరల్లో మాత్రం మార్పు కనిపించడంలేదు. కిందటి వారం కేజీ చికెన్ రూ.220 నుంచి రూ.240 ఉండగా.. ఈ రోజు హైదరాబాద్, విజయవాడలో రూ.220, చిత్తూరులో రూ.160 కి అమ్ముతున్నారు. చికెన్ అమ్మకాలు పడిపోవడం, గిరాకీ పెరగడంతో చేపల వ్యాపారులు రేట్లు పెంచి అమ్ముతున్నారు.

## 'మూసీ'కి ముంచుకొస్తున్న ముప్పు

- జలాశయంలో 15.32 శాతం మేర పూడిక
- 4.46 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంలో 0.74 టీఎంసీల తగ్గుదల
- పరిరక్షణ చర్యలు సూచించిన సీడబ్ల్యూసీ

మూసీ జలాశయానికి పూడిక ముప్పు ముంచుకొస్తోంది. సూర్యాపేట జిల్లా కేంద్రం సమీపంలో మూసీ నదిపై నిర్మించిన ఈ జలాశయంలో నీటి నిల్వ సామర్థ్యం ఏటికేడు పడిపోతూ వస్తోంది. కేంద్ర జల సంఘం(సీడబ్ల్యూసీ) గతేడాది హైడ్రోగ్రాఫిక్, రిమోట్ సెన్సింగ్ సాంకేతికతతో సర్వే

వివరాలు 2లో..



## రాహుల్ ది బ్రాహ్మణ కుటుంబం... సందేహాలుంటే బండి సంజయ్ తెలుసుకోవాలి

- ప్రధాని మోదీ కులంపై రేవంత్ వ్యాఖ్యలు
- రాహుల్ ను టార్గెట్ చేసిన బీజేపీ నేతలు
- ఈ క్రమంలో స్పందించిన కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి
- తండ్రి కులమే పిల్లలకు వర్తిస్తుందని బీజేపీ నేతలకు తెలియదా అంటూ కౌంటర్



వివరాలు 2లో..

## కేసీఆర్ పాలనను అసహ్యించుకోవడానికి 9 ఏళ్లు పడితే, రేవంత్ పాలనను 9 నెలలకే అసహ్యించుకుంటున్నారు

- బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను ప్రజలు నమ్మరన్న ఈటల
- కేసీఆర్ పాలనలో ఆర్థిక వ్యవస్థ ధ్వంసమైందని విమర్శలు
- కేంద్ర నిధులతోనే బీఆర్ఎస్ పనులు చేపట్టిందని స్పష్టీకరణ

వివరాలు 2లో..



# మేడ్చల్‌లో పట్టపగలే దారుణహత్య



వివరాలు 2లో..

- తాగొచ్చి లొల్లి చేస్తుండని.. అన్నను పట్టపగలు నడిరోడ్డుపై చంపేసిన తమ్ముళ్లు
- ఉలిక్కిపడ్డ హైదరాబాద్.. మేడ్చల్‌లో 'రక్త చరిత్ర' మర్డర్..
- అందరూ చూస్తుండగా యువకుడిని కత్తులతో పొడిచి చంపిన వైనం
- సొంత తమ్ముడే హత్యకు పాల్పడినట్టు గుర్తింపు
- కన్నీరుమున్నీరుగా రోదిస్తున్న కుటుంబ సభ్యులు

## ఫోన్ ట్యాపింగ్ కేసులో.. హరీష్‌రావు పీఏ అరెస్ట్

తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో ట్విస్ట్..మాజీ మంత్రి హరీష్ రావు పీఏను అరెస్ట్ చేశారు పోలీసులు. చక్రధర్ గౌడ్ ఫోన్ ట్యాప్ చేయడంతో పాటు బెదిరింపులకు పాల్పడిన ఆరోపణలతో హరీష్ రావు పీఏ వంశీకృష్ణతో పాటు సంతోష్ కుమార్, పరశురాములును అదుపులోకి తీసుకున్నారు. చక్రధర్ గౌడ్ కు బెదిరింపు కాల్స్, మేసేజ్ లు చేస్తూ డబ్బులు వసూలు చేశారని ముగ్గురు నిందితులపై అరోపణలు ఉన్నాయన్నారు.

వివరాలు 2లో..



# ఏసీ గదులు దాటి వెళ్లట్లేదు

**గతంలో ప్రజాప్రతినిధులు ఏదైనా ప్రస్తావిస్తే.. అధికారులు అందులోని లోటుపాట్లను విశ్లేషించేవారు. కానీ ఇప్పుడేమో.. ఒక తప్పు చేద్దామంటే మూడు చేద్దామనే అధికారులను చూస్తున్నాం. కొత్తగా ఎంపికైన ఐపీఎస్‌లలో కొందరు శిక్షణలో ఉన్నప్పుడే యూనిఫామ్ వేసుకొని మరీ ప్రైవేటు పంచాయితీలు చేస్తున్నారు. ఈ ధోరణులు సమాజానికి మంచిది కాదు. కొంతమందిలోనైనా మార్పు రావాలని ఈ వేదికపై ఈ విషయం చెబుతున్నా" సీఎం రేవంత్‌రెడ్డి**

- మొదటి పేజి తరువాయి
బేగంపేటలోని ఐఏఎస్ అధికారుల ఇన్‌స్టిట్యూట్‌లో ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. "గతంలో అధికారులు ప్రజా సమస్యల పరిష్కారానికి ఎంతో శ్రమించేవారు. ప్రజలు అంతే గొప్పగా వారి గురించి మాట్లాడుకునేవారు. ప్రస్తుతం క్షేత్రస్థాయిలో పనిచేయాలని ఆదేశిస్తున్నా కొందరు అధికారులు వినని పరిస్థితి. వారు ఏసీ గదులను విడిచి వెళ్లడం లేదు. ఈ విషయంలో నేను అసంతృప్తిగా ఉన్నా. అధికారుల ఆలోచన విధానంలో మార్పులు రావాలి. నిబద్ధతతో పనిచేసే వారికి గుర్తింపు తప్పనిసరిగా ఉంటుంది. మంత్రుల విద్యార్హతలు, నేపథ్యానికి.. వారికి కేటాయించే శాఖలకు సంబంధం ఉండకపోవచ్చు. అలాంటి సందర్భాల్లో అధికారులే చొరవ తీసుకొని తప్పొప్పులను విశ్లేషించి హెచ్చరించాలి" అని సీఎం పేర్కొన్నారు.

**అలాంటి అధికారులే ఆదర్శం**

"తన అనుభవ సారాన్ని పుస్తక రూపంలో తీసుకురావడంలో విశ్రాంత ఐఏఎస్ అధికారి గోపాలక్రిష్ణనాయుడు విజయవంతమయ్యారు. ఉద్యోగ జీవితంలో 1962లో ప్రవేశించిన ఆయన నెహ్రూ నుంచి నరేంద్రమోదీ వరకు దేశ ఆర్థిక పరిణామాలకు ప్రత్యక్ష సాక్షి. ఈ పుస్తకం చదవడం ద్వారా ఉన్నత సేవలు అందించేలా ఉద్యోగులకు ప్రేరణ కలుగుతుంది. నిబద్ధత కలిగిన శంకరన్, ఎంతటి రాజకీయ నాయకుడైనా ఒక చట్రంలో పనిచేసేలా ఎన్నికల సంస్కరణల్లో కీలకపాత్ర పోషించిన టి.ఎన్.శేషన్, దేశ ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చిన మాజీ ప్రధాని డా.మన్మోహన్ సింగ్ వంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలి" అని రేవంత్‌రెడ్డి ఉద్యోగులకు సూచించారు. విశ్రాంత ఐఏఎస్ అధికారులతో యువ ఐఏఎస్‌లకు శిక్షణ తరగతులు నిర్వహించాలని సీఎస్ శాంతికుమారిని సీఎం ఆదేశించారు.

**ఎన్టీఆర్ పెట్టిన పేరు 'గోదావరి గోపాలక్రిష్ణ'**

సీఎస్ శాంతికుమారి మాట్లాడుతూ.. గోపాలక్రిష్ణనాయుడికి దాదాపు 400 అవార్డులు వచ్చాయని చెప్పారు. ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ.. చైనాతో యుద్ధం తర్వాత క్లిష్టమైన పరిస్థితుల మధ్య యువ ఐఏఎస్ అధికారిగా గోపాలక్రిష్ణనాయుడు అస్సాంలో సేవలందించారని, పదవీ విరమణ తర్వాత సైతం ఆదర్శంగా ఉన్నారని కొనియాడారు. రచయిత, గోపాలక్రిష్ణనాయుడు స్పందిస్తూ.. "నేను వాణిజ్యపన్నులశాఖ అధికారిగా ఉన్నప్పుడు ఆనాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ పిలిచి గోదావరి ఫెర్టిలైజర్స్ పెడుతున్నామని, ఆ బాధ్యతలు నిర్వర్తించాల్సి ఉంటుందని చెప్పారు. అక్కడ ప్రారంభోత్సవంలో గోదావరి గోపాలక్రిష్ణ అని నాకు ఎన్టీఆర్ నామకరణం చేశారు. ప్రజలూ అదే పేరుతో పిలిచేవారు. త్వరలో మేనేజ్‌మెంట్ తంత్రాస్ పేరుతో మరో పుస్తకం తీసుకొస్తా. మా గ్రామం కొడగల్ కోసం గూగుల్‌లో సెర్చ్ చేసిన ప్రతిసారీ కొడంగల్ అని వస్తోంది. అందుకు కారణం సీఎం రేవంత్‌రెడ్డి" అంటూ చమత్కరించారు. కార్యక్రమంలో గోపాలక్రిష్ణనాయుడు భార్య సుజాత, విశ్రాంత ఐఏఎస్ అధికారులు పాల్గొన్నారు.

# సమయం లేదు.. సమన్వయంతో పనిచేయండి

- మొదటి పేజి తరువాయి
సాధించి యువతకు ఉద్యోగాలు కల్పించే ప్రయత్నం చేస్తున్నాం. రూ.ఏడు లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకున్నాం. నైపుణ్యాభివృద్ధికి స్కిల్ సెంటర్లు ఏర్పాటు కానున్నాయి. గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన బకాయిల్ని చెల్లిస్తున్నాం. వీటన్నింటినీ ప్రజలకు తెలియజేయండి. సార్వత్రిక ఎన్నికల్లో వచ్చిన దానికంటే ఎక్కువ మెజారిటీ రావాలి" అని చంద్రబాబు అన్నారు.

## నల్గొండ జిల్లాలోని అన్ని పాఠశాలలకు సోమవారం సెలవు ప్రకటించిన జిల్లా కలెక్టర్




నల్లగొండ జిల్లా: పెద్దగట్టు (దురాజపల్లి)జాతర సందర్భంగా నల్లగొండ జిల్లాలోని అన్ని పాఠశాలలకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సోమవారం(ఫిబ్రవరి 17, 2025) సెలవు ప్రకటించారు. దురాజుపల్లి పెద్దగట్టు జాతర సరళిని ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ పరిశీలించారు. పోలీస్ కంట్రోల్ రూంలో ఏర్పాటు చేసిన సీసీటీవీ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ పని తీరుపై ఆరా తీశారు. గుట్ట చుట్టూ భద్రతా చర్యలను తనిఖీ చేసి, పోలీసు బందోబస్తును పరిశీలించారు. ఎగ్జిబిషన్ రోడ్డు, కోనేరు, %ఎఖ్రా% మార్గం, హైవేపై వాహనాల శ్రేణి, తూర్పు మెట్ల వద్ద బందోబస్తు, భద్రతా చర్యలను తనిఖీ చేశారు. సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి తొక్కిసలాటకు తావు లేకుండా స్వామిని భక్తులు దర్శించుకునేలా చూడాలని పోలీసులకు ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ సూచించారు.లక్షలాది మంది భక్తులు తరలిరానున్న పెద్దగట్టు లింగమతులస్వామి జాతరకు పోలీస్ శాఖ సమాయత్తమైంది. జాతరలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్ శాఖ పటిష్ట బందోబస్త్ ఏర్పాటు చేసింది. ఐదు రోజులపాటు జాతర జరగనుంది. ఇందుకోసం 2 వేల మంది పోలీస్ సిబ్బంది, 500 మంది వాలంటీర్లను నియమించారు. 68 సీసీ కెమెరాలు, డ్రోన్లతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయనున్నారు.తెలంగాణలో రెండేండ్లకు ఒకసారి జరిగే రెండో అతిపెద్ద జాతరైన దురాజ్ పల్లి పెద్దగట్టు లింగమంతులస్వామి జాతరకు సూర్యాపేట డిపో నుంచి 60 ప్రత్యేక బస్సులు నడుపుతున్నారు. లింగమంతుల స్వామి జాతరకు వివిధ రాష్ట్రాల నుంచి లక్షల సంఖ్యలో భక్తులు రానున్నారు. సూర్యాపేట నుంచి పెద్దగట్టు జాతరకు బస్సు టికెట్ ధర పెద్దలకు రూ.40, పిల్లలకు రూ.20 అని తెలిపారు.

# మేడ్చల్‌లో పట్టపగలే దారుణహత్య

హైదరాబాద్ మేడ్చల్ లో పట్టపగలే నడిరోడ్డుపై కత్తులతో ఒక వ్యక్తిని చంపిన ఘటన సంచలనం సృష్టించింది. ఉమేష్ అనే వ్యక్తిని సినిమాను తలపించేలా కత్తులతో పొడిచి చంపీ.. రోడ్డుపై నుండి నడుచుకుంటూ వెళ్లిన ఇద్దరు వ్యక్తుల గురించి తెలిసింది. సొంత అన్నను

తమ్ముడు, వరుసకు తమ్ముడయ్యే మరో యువకుడు కలిసి కత్తులతో కసి తీర పొడిచి దారుణంగా హత్య చేశారు. ఈ హత్యకు కారణం కుటుంబ కలహాలేనని పోలీసులు దర్యాప్తులో తేల్చారు. మేడ్చల్ ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం సోమారం పేటకు చెందిన గన్యా మేడ్చల్ ఆర్టీసీ డిపోలో డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. ఉద్యోగరీత్యా కుటుంబంతో సహా మేడ్చల్ లో నివాసం ఉంటున్నాడు. ఆయనకు ఉమేష్, రాకేష్ అనే ఇద్దరు కొడుకులు ఉన్నారు.

పెద్ద కొడుకు ఉమేష్ గత కొద్ది రోజులుగా ఏ పని చేయకుండా జులాయిగా తిరుగుతూ మద్యం మత్తులో వచ్చి తల్లిని కొట్టి వేధింపులకు గురి చేస్తున్నాడని విసిగిన రాకేష్.. బంధువుల అబ్బాయి లక్ష్మణ్ తో కలిసి ఇద్దరు ఉమేష్ తో గొడవ పడ్డారు. అతను తప్పించుకుని జాతీయ రహదారిపైకి రావడంతో అక్కడే కింద పడేసి కత్తులతో పొడిచి హత్య చేశారు. నిందితుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఉమేష్ కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

# హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై ట్రాఫిక్ ఆంక్షలు

- మొదటి పేజి తరువాయి
మళ్లించారు. విజయవాడ నుంచి హైదరాబాద్ వెళ్లే వాహనాలను కోదాడ, నల్గొండ, నార్కెట్‌పల్లి మీదుగా మళ్లించారు. ఈ ట్రాఫిక్ ఆంక్షలు రెండు రోజుల పాటు వర్తించనున్నాయి. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి 65పై శనివారం అర్ధరాత్రి నుంచి వాహనాలను దారి మళ్లించారు. హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వెళ్లే వాహనాలను నార్కట్ పల్లి వద్ద దారి మళ్లించి నల్గొండ వైపుగా మిర్యాలగూడ, హుజూర్‌నగర్, కోదాడ మీదుగా తరలిస్తారు. విజయవాడ నుంచి హైదరాబాద్ వచ్చే వాహనాలు, కోదాడ వద్ద మళ్లించి హుజూర్‌నగర్, నేరేడుచర్ల, మిర్యాలగూడ, నల్గొండ, నార్కట్ పల్లి మీదుగా పంపిస్తారు. హైదరాబాద్ నుంచి ఖమ్మం వెళ్లే వాహనాలను టేకుమట్ల వద్ద జాతీయ రహదారి 365 మీదుగా మళ్లించనున్నారు. -కోదాడ వెళ్లే వాహనాలను కోదాడ, మునగాల, గుంపుల మీదుగా ఎస్సారెస్పీ కెనాల్ నుంచి బీబీగూడెం నుంచి సూర్యాపేటకు రానున్నాయి. సూర్యాపేట నుంచి కోదాడ వెళ్లే వాహనాలు కుడకుడ, ఐలాపురం, ఖమ్మం జాతీయ రహదారి మీదుగా రాఘవపురం స్టేజి నుంచి నామవరం గ్రామం మీదుగా జాతీయ రహదారి 65పై గుంజలూరు స్టేజి వరకు మళ్లించి కోదాడ, విజయవాడ వైపునకు పంపనున్నారు.

తెలంగాణలో రెండో అతి పెద్ద జాతరగా పెద్దగట్టు జాతర పేరుగాంచింది. ఆదివారం అర్ధరాత్రి నుంచి ఈ జాతర ప్రారంభం కానుంది. ఐదు రోజులపాటు జరిగే పెద్దగట్టు జాతర సమ్మక్క, సారలమ్మ జాతర తర్వాత అతి పెద్దది. సూర్యాపేట పట్టణానికి 5 కిలోమీటర్ల దూరంలో 65వ నంబర్ జాతీయ రహదారిపై చివ్వెంల మండలం దురాజ్‌పల్లి వద్ద రోడ్డు పక్కనే పెద్దగట్టు గుట్టపై లింగమంతులస్వామి కొలువై ఉన్నారు. ఈ జాతర దాదాపు 250 ఏండ్ల నుంచి జరుగుతున్నట్లు చారిత్రక ఆధారాలు చెబుతున్నాయి.

# 'మూసీ'కి ముంచుకొస్తున్న ముప్పు

- మొదటి పేజి తరువాయి
చేపట్టింది. దేశవ్యాప్తంగా 87 జలాశయాలు పూడిక కారణంగా వేగంగా నీటి నిల్వ సామర్థ్యాన్ని కోల్పోతుండగా.. వాటిలో తెలంగాణలోని రెండు జలాశయాలు ఉన్నట్లు సర్వేలో తేలిందని సీడబ్ల్యూసీ తన నివేదికలో పేర్కొంది. వాటిలో ఉస్మాన్‌సాగర్ ఒకటి కాగా.. మరొకటి మూసీ జలాశయం. మూసీ జలాశయంలో 15.32 శాతం మేర సెడిమెంటేషన్(పూడిక) ఉందని, పరిరక్షణ చర్యలు తప్పనిసరి అని స్పష్టం చేసింది.

**0.74 టీఎంసీలు తగ్గుదల**

మూసీ జలాశయాన్ని 1962లో 42 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు 4.83 టీఎంసీల స్థాపిత సామర్థ్యంతో నిర్మించారు. జలాశయం నీటి నిల్వ సామర్థ్యం 4.46 టీఎంసీలు కాగా.. నిర్మించినప్పటి నుంచి 2024 వరకు 0.74 టీఎంసీల (15.32 శాతం) మేరకు పూడిక చేరింది. ఫలితంగా నీటి నిల్వ సామర్థ్యం 3.72 టీఎంసీలకు, ఆయకట్టు 33 వేల ఎకరాలకు పడిపోయింది. మూసీ నదికి వరదలు వచ్చినప్పుడు, ఉప నదులు, వాగుల ప్రవాహంతో ఇసుక, మట్టి జలాశయంలోకి చేరి పేరుకుపోతున్నాయి. నది ఒడ్డున ఉన్న నగరాలు, పట్టణాల నుంచి వినియోగించిన జలాలు, మురుగు వచ్చి చేరుతున్నాయి. నది ఒడ్డు కోతకు గురికావడం కూడా ఒక కారణం. 2084 నాటికి జలాశయం సామర్థ్యం ఒక టీఎంసీ మేర తగ్గిపోతుందని సీడబ్ల్యూసీ తెలిపింది. వరదల సమయంలో దిగువ భాగంలో ఉండే తూములు తెరవడం, వరద గేట్ల నిర్వహణ సక్రమంగా చేపట్టడం ద్వారా పూడిక ముప్పును కొంతవరకు తప్పించవచ్చని.. మూసీ ఎగువ పరీవాహకంలో తీరప్రాంతం కోతకు గురికాకుండా చర్యలు చేపట్టాలని సూచించింది. ప్రతి ఐదేళ్లకు ఒకసారి హైడ్రోగ్రాఫిక్ సర్వే చేపట్టడం ద్వారా పూడిక శాతాన్ని పక్కాగా లెక్కగట్టి ప్రమాద తీవ్రతను అంచనా వేయొచ్చని కేంద్ర జల సంఘం వివరించింది.

## రాహుల్ ది బ్రాహ్మణ కుటుంబం... సందేహాలుంటే బండి సంజయ్ తెలుసుకోవాలి

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కులంపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు చేయడం... దాంతో బీజేపీ నేతలు రాహుల్ గాంధీని టార్గెట్ చేయడం తెలిసిందే. ఈ క్రమంలో, కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి స్పందించారు. రాహుల్ గాంధీది బ్రాహ్మణ కుటుంబం అని వెల్లడించారు. దీనిపై ఏవైనా సందేహాలుంటే బండి సంజయ్ తెలుసుకోవాలని హితవు పలికారు. రాజకీయాల కోసం రాహుల్ గాంధీ కుటుంబం ఏనాడూ
కులాన్ని వాడుకోలేదని స్పష్టం చేశారు. సోనియా గాంధీ క్రిస్టియన్ అని బండి సంజయ్ మాట్లాడుతున్నారు... తండ్రి కులమే పిల్లలకు వర్తిస్తుందని బీజేపీ నేతలకు తెలియదా? అని జగ్గారెడ్డి ప్రశ్నించారు.

# 'గ్రోక్3'ని మించింది ఈ భూమ్మీద లేదు

రానున్న కాలంలో ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్)దే హవా అని టెక్ నిపుణులు చెబుతుండడం తెలిసిందే. ఇప్పటికే చాట్ జీపీటీ, గూగుల్ జెమిని, చైనా డీప్ సీక్, మెటా ఎల్ఎల్ఏఎంఏ వంటి ఏఐ మోడళ్లు రంగంలో ఉన్నాయి. టెక్ మొఘల్ ఎలాన్ మస్క్ కు చెందిన ఎక్స్‌ఏఐకూడా ఈ రేసులో ఉంది. ఇప్పటికే ఎక్స్‌ఏఐ గ్రోక్ ఏఐ మోడల్ ను తీసుకువచ్చింది. గ్రోక్ ను 'ఎక్స్' సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ పై అందుబాటులో ఉంచారు. తాజాగా, మరింత అభివృద్ధి చేసిన గ్రోక్3ని తీసుకువస్తున్నారు. దీనిపై ఎలాన్ మస్క్ స్పందించారు. గ్రోక్3 అంతటి తెలివైన ఏఐ చాట్ బాట్ భూమ్మీద మరొకటి
లేదని అన్నారు. ఇది మంగళవారం ఉదయం 9.30 నిమిషాల నుంచి అందుబాటులోకి రానుందని వెల్లడించారు.
కాగా, గ్రోక్3లో టెక్ట్స్ టు వీడియో ఫీచర్ కూడా ఉంటుందని తెలుస్తోంది. గ్రోక్3 రాక నేపథ్యంలో ఏఐ రేసు మరింత ఆసక్తికరంగా మారనుంది.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో.. హరీష్‌రావు పీఏ అరెస్ట్

- మొదటి పేజి తరువాయి
కేసులో ఏ1గా హరీష్ రావు, ఏ2గా రాధాష్ణన్ రావు ఉన్నారు. వంశీకృష్ణ, సంతోష కుమార్, పరశురాములు కలిసి ఓ రైతు గుర్తింపు కార్డులతో సిమ్ కార్డు కొనుగోలు చేసి బెదిరింపులకు పాల్పడ్డారని, సిద్దిపేట జిల్లాలో చక్రధర్ గౌడ్ ఎలాంటిసా మాజిక కార్యక్రమాల్లో పాల్గొనకుండా బెదిరించారని ఆరోపణలు ఉన్నాయి. గతంలో ఆరోగ్యశ్రీ డిపార్టుమెంట్‌లో పనిచేస్తూ అవినీతికి పాల్పడినట్టు హరీష్‌రావు పీఏ వంశీకృష్ణపై ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో కీలక నిందితుడిగా ఉన్నారు. ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు ఉన్నప్పుడు ఆయన పేషీలో వంశీకృష్ణ పనిచేశారు.

## కేసీఆర్ పాలనను అసహ్యించుకోవడానికి 9 ఏళ్లు పడితే, రేవంత్ పాలనను 9 నెలలకే అసహ్యించుకుంటున్నారు

బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. కేసీఆర్ పాలనను అసహ్యించుకోవడానికి 9 ఏళ్లు పడితే, రేవంత్ రెడ్డి పాలనను 9 నెలలకే అసహ్యించుకున్నారని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను ప్రజల నమ్మరని అన్నారు. కేసీఆర్ పాలనలో ఆర్థిక వ్యవస్థ ధ్వంసమైందని వ్యాఖ్యానించారు. కేంద్ర నిధులతోనే బీఆర్ఎస్ అభివృద్ధి పనులు చేపట్టిందని ఈటల స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వంలో 70కి పైగా మంత్రులు ఉంటే, అందులో 30కి పైగా బీసీ మంత్రులు ఉన్నారని వివరించారు.
ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆ రెండు పార్టీలకు అభ్యర్థులు కరవయ్యారు: లక్ష్మణ్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు అభ్యర్థులు కరవయ్యారని బీజేపీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ ఎద్దేవా చేశారు. బీజేపీ అభ్యర్థులను ఎమ్మెల్సీలుగా గెలిపిస్తే ప్రజల తరఫున ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుకలు అవుతారని వ్యాఖ్యానించారు.
రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలనపై ప్రజలు అసంతృప్తితో ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ సర్కారు అవినీతిలో కూరుకుపోయిందని... గత ప్రభుత్వంలో 3-4 శాతం కమీషన్ తీసుకుంటే, ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో 12 శాతం వరకు కమీషన్ తీసుకుంటున్నారనివిమర్శించారు.

# దేశంలో ఏ సీఎం కూడా వారానికోసారి ఢిల్లీ వెళ్లరు


- మొదటి పేజి తరువాయి
అమలుచేస్తామని చెప్పి చేయలేదన్నారు కిషన్ రెడ్డి. రాష్ట్రంలో గత ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాల భర్తీ తప్ప.. పార్టీ ఇచ్చిన కొత్త ఉద్యోగాలేమి లేవన్నారు. ప్రజా వ్యతిరేకతను మరల్చేందుకు లేని విషయాలను సీఎం మాట్లాడుతున్నారని విమర్శించారు. ఘాటుగా, ఆవేశంగా మాట్లాడితే ప్రజలు ఎక్కువ రోజులు భరించరని సూచించారు. అందినకాడికి అప్పులు చేసి, రాష్ట్రాన్ని దివాళా తీసే పరిస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. భూములు అమ్మడం, సొమ్ము చేసుకోవడమే లక్ష్యంగా రేవంత్ సర్కార్ పనిచేస్తోందని ఆరోపించారు. వనరులు సమకూర్చుకునే అంశంలో ప్రణాళిక లేదు.. ఇచ్చిన హామీలు అమలుచేసేందుకు రోడ్డు మ్యాప్ కూడా లేదని ఎద్దేవా చేశారు. గుడ్డెద్దు చేనులో పడ్డట్లు కాంగ్రెస్ పరిపాలన ఉందని సెటైర్లు వేశారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ కు గడ్డు కాలమే..బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీలు దొందూ దొందే అని మండిపడ్డారు కిషన్ రెడ్డి.

## నదీ జలాలను ఏపీ తన్నుకుపోతుంటే రేవంత్ సర్కారులో చలనం లేదు

తెలంగాణకు దక్కాల్సిన నదీ జలాలను ఏపీ తన్నుకుపో తుంటే రేవంత్ రెడ్డి సర్కారు లో చలనం లేదని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు కుడి కాలువ ద్వారా రోజుకు 10 వేల క్యూసెక్కుల నీటిని ఏపీ తరలించుకుపోతోందని ఆరోపించారు.
గత మూడు నెలలుగా ఈ తంతు జరుగుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం తమాషా చూస్తోందని కేటీఆర్ విమర్శించారు. నాడు కేసీఆర్ గోదావరి, కృష్ణా జలాల్లో ప్రతి బొట్టును కూపాడుకుంటూ బీడు భూములను సస్యశ్యామలంగా మార్చారని... కానీ కాంగ్రెస్ పార్టీ ఏడాది కాలంలోనే పంట పలాలను బీడుగా మార్చేసిందని అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు ప్రాతిపదికన తెలంగాణ ఏర్పడిందని... అలాంటి రాష్ట్రంలో ఒక్కొక్కటిగా అన్నింటినీ రేవంత్ సర్కారు నాశనం చేస్తోందని కేటీఆర్ మండిపడ్డారు.
ఏపీ ప్రభుత్వం ఇప్పటికే కృష్ణా జలాల నుంచి 646 టీఎంసీల నీటిని వినియోగించుకున్నా, కాంగ్రెస్ సర్కారు అడ్డుకోవడంలేదని ఆగ్రహం వెలిబుచ్చారు.

## జనసేన పార్టీలో 300 మందితో చేరిన వైస్సార్సీపీ 39 వ వార్డ్ నాయకురాలు కొల్లి సింహాచలం

- సింహాచలంకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్
- శ్రీకనక మహాలక్ష్మి ఆలయ మాజీ ఛైర్మన్ కొల్లి సింహాచలం సహా పార్టీలో చేరిన 39వ వార్డు వైస్సార్సీపీ నేతలు




**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) ఫిబ్రవరి 16** : వైసీపీ మహిళా నేత, కనక మహాలక్ష్మి దేవస్థానం మాజీ చైర్‌పర్సన్ కొల్లి సింహాచలం ఆదివారం జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆమెకు నగర పార్టీ కార్యాలయంలో విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షులు, దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ గతంలో ఎలా ఉన్నా ఇప్పుడు మాత్రం జనసేనలో అందరికీ స్వేచ్ఛ ఉంటుందని, కూటమి పథకాల్ని అందరికీ చేర్చడంలో కొల్లి సింహాచలం, కార్పొరేటర్ సాధిక్ బాధ్యత వహించాలన్నారు. వచ్చే ఎన్నికల్లో సింహాచలం పోటీ కార్పొరేటర్ గా పోటీ చేస్తారని, గెలుస్తారని జోస్యం చెప్పారు. పార్టీకి రెండు కళ్లుగా సాధిక్, సింహాచలం... వీరిద్దరూ పనిచేయాలన్నారు. మాటలు తక్కువ పని ఎక్కువ అన్నట్టు ఉండాలన్నారు. కొల్లి సింహాచలం మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆధ్వర్యంలో వంశీకృష్ణ చేపట్టిన అభివృద్ధి పనులకు ఆకర్షితురాలినై జనసేనలో చేరానన్నారు. 39వ వార్డుకు చెందిన జాలర్లు, శెట్టిబలిజ, వాడబలిజ, ముస్లిం మైనార్టీ నేతలంతా జనసేనలోకి తనతో పాటే వచ్చి చేరారన్నారు. కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గ జనసేన నేతలు హాజరై మాట్లాడారు. పార్టీలో చేరిన వారిలో నెల్లి సోమేశ్, కొల్లి శ్రీనుకుమార్, పోలవరపు అప్పలరాజు, దేముడు, సీ మెన్ శ్రీను, వేణు, గణేష్, సలీం, హాబీబా, నాని, పైడిరత్నం, పోలరాజు, బురద రాజు తదితరులతో పాటు జనసేన మైనార్టీ నాయకులు హీరా తదితరులు పాల్గొన్నారు.

## 23వ శ్రీ అష్టలక్ష్మి యాగం కరపత్రాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఫిబ్రవరి 16,**
భద్రాచలం రాఘవ నిలయం (రెడ్డి సత్రం) నందు మార్చి 12వ తేదీ నుంచి 23వ తేదీ వరకు కూనవరం రోడ్డు పాత గుండాల జాతీయ రహదారి 30 భద్రాచలం నుండి 4 కిలోమీటర్ల దూరంలో రోడ్డు సమీపంలో 23వ శ్రీ అష్టలక్ష్మి యాగం కరపత్రాలను ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మరియు పట్టణ ప్రముఖుల. ఆధ్వర్యంలో ఘనంగా ఆవిష్కరించారు.
స్వామీజీ మాట్లాడుతూ లోక కళ్యాణార్థం చేసే ఈ బృహత్తరమైన కార్యక్రమంలో మహిళలు పిల్లలు జంటలు జంటలుగా కుటుంబ సమేతంగా వచ్చి ప్రతిరోజు కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా తెలిసినవారు వారి ద్వారా వారు బంధువులకు కూడా తెలియపరిచేలా చేయాలని ప్రజలని కోరారు మహిళల కొరకు సుమంగళి యాగం. కుంకుమార్చన.. కార్యక్రమం ఉన్నది అలాగే విద్యార్థుల కొరకు హయగ్రీవ యాగం మరియు వారికి ప్రతిమలు ఇవ్వడం జరుగుతుంది అని తెలియజేశారు ప్రతిరోజు కూడా యజ్ఞం జరిగే సమయంలో అన్న ప్రసాదాన్ని స్వీకరించవచ్చని భక్తులని కోరారు 12 రోజులు కూడా విశేషమైన యజ్ఞం జరుగుతుందని అందులో తమ తమ వంతుగా అక్కడికి విచ్చేసి విశేషమైన సేవలను కూడా అందించ వచ్చని అష్టలక్ష్మి అనుగ్రహాన్ని పొందాలని స్వామీజీ తెలియజేశారు. ఈ కార్యక్రమం లో శ్రీ అష్టలక్ష్మి పీఠం వ్యవస్థపకా చార్యులు శ్రీ పీతాంబరం రఘునాథ చార్య స్వామి, ప్రముఖ స్వచ్ఛంద సేవకులు గాదె మాధవరెడ్డి, నక్క భాస్కరరావు. నాయకులు, వెంకటరెడ్డి, వెంకటేశ్వర్లు, దార బాలాజీ, అష్ట లక్ష్మీ వైభవ దీపిక సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల ఆరువేల పింఛన్ వెంటనే అమలు చేయాలి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఫిబ్రవరి 16,**
కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీ లో ఒకటైన వృద్ధులకు 4000 దివ్యాంగుల కు 6000 పింఛన్ పెంచుతామని అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరం దాటినా కూడా వీటిపై స్పందించకపోవడం దారుణమని భద్రాద్రి ఫిజికల్ హ్యాండీ క్యాప్ వెల్ఫేర్ సొసైటీ సెక్రటరీ అన్నం సత్తిబాబు అన్నారు కొత్త పింఛన్లు రాక పాత పింఛన్లతోనే దివ్యాంగులు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు హెచ్ఐవి గీత కార్మికులు అనేకమంది ఆసరా పింఛన్ లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కొత్త పింఛన్లు ఎప్పుడు పెంచుతారా అని ఎదురుచూస్తున్నారని తక్షణం కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త పింఛన్ల కోసం సైట్ ఓపెన్ చేసి కొత్తవారికి పాత లబ్ధిదారుల కు ఆసరా పెన్షన్లు తక్షణం పెంచే విధంగా ఈ బడ్జెట్లో నిధులు కేటాయించాలని లేదంటే రానున్న పంచాయతీ ఎలక్షన్లో ఓట్లు భారీగా చీలిపోయే అవకాశం ఘోరంగా ఉందని తెలిపారు ఈ కార్యక్రమం లో పుప్పాల రమేష్ మదెల లక్ష్మయ్య బద్దా శీను కృష్ణ చైతన్య ఆనంద్ దుర్గాప్రసాద్ కృష్ణకుమారి రాజేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

# రాష్ట్ర ప్రభుత్వం 20 శాతం విద్యకు బడ్జెట్ ను కేటాయించాలి.

- నాణ్యమైన విద్య, యువత సాధికారత కోసం ఎస్.ఐ.ఓ కట్టుబడి ఉంది.
- ఎమ్మెల్యే కూనంనేనిని కలిసి వినతి పత్రం అందజేసిన ఎస్.ఐ.ఓ విద్యార్థి సంఘం



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఫిబ్రవరి 16,**రాష్ట్ర ప్రభుత్వం 20 శాతం విద్యకు బడ్జెట్ ను కేటాయించాలనీ ఎస్.ఐ.ఓ పట్టణ అధ్యక్షుడు మీర్జా వహీద్ అలీ బేగ్ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేనీ సాంభశివరావు ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఎస్.ఐ.ఓ ప్రతినిధి బృందం మాట్లాడుతూ రాబోయే 2025-26 తెలంగాణ బడ్జెట్ సెషన్ లో విద్యా బడ్జెట్‌ను పెంచడానికి కీలక సిఫార్సు చేయాలని , రాష్ట్ర బడ్జెట్‌లో 20శాతం విద్యకు కేటాయించేలా ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని, స్కాలర్ షిప్ లను వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వ ఉపాధ్యాయులకు ప్రాథమిక సౌకర్యాలు కల్పించాలని, సాంకేతిక విద్య అందించి ,యువత నైపుణ్యాభివృద్ధికి కృషి చేయాలని, పెండింగ్‌లో ఉన్న విద్యాసంస్థలు మరియు ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉన్న 72, 220 పోస్టుల భర్తీ చేయాలని, తెలంగాణ వ్యాప్తంగా విద్యార్థుల సాధికారత కోసం మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియామకం చేపట్టాలని , ప్రభుత్వ పాఠశలల్లో, కళాశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పనలు కృషి చేయాలని, సాంకేతిక విద్యా విస్తరణ, జిల్లా స్థాయి క్రీడలు మరియు నైపుణ్యాభివృద్ధి కేంద్రాల ఏర్పాటు చేసి తక్షణ అవసరాలను తీర్చిదిద్దేందుకు కృషి చేయాలనీ ప్రతినిధి బృందం కోరడం జరిగింది. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఎస్.ఐ.ఓ చేపట్టిన ఆందోళనలను అభినందిస్తూ రానున్న బడ్జెట్ సెషన్‌లో బడ్జెట్ విధాన నిర్ణేతల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో మహమ్మద్ షరీఫ్ వైస్ ప్రెసిడెంట్ జె.ఐ.హెచ్ మరియు మొహమ్మద్ సమీర్ యూనిట్ సెక్రటరీ, నదీమ్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకం విధి విధానాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఫిబ్రవరి 16,** మధ్యాహ్న భోజన పథకం అమలు మరియు విధి విధానాలను ఆదివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించబడుతున్న మధ్యాహ్న భోజన పథకం అమలు మరింత మెరుగైన రీతులలో సమర్థవంతంగా నిర్వహించేందుకు గాను కార్యాచరణ పథకాన్ని తయారు చేసే క్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ను ప్రత్యేక పరిశీలన చేసి నివేదికలు సమర్పించాలని కోరిన నేపథ్యంలో క్షేత్రస్థాయిలో మధ్యాహ్నం భోజన పథకం అమలు అయ్యే విధానం పాఠశాలల స్థాయి నుండి హాజరు, రోజువారి హాజరు రిపోర్టుల సమర్పణ మరియు ఎంఈఓ కార్యాలయాల్లో సిద్ధం చేసే బిల్లుల వివరాల గురించి కలెక్టర్ పరిశీలించారు. కొత్తగూడెం విద్యాధికారి కార్యాలయంలో మధ్యాహ్న భోజన పథక లక్ష్యాలు- అమలు విధానాలు- పాఠశాల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఏ విధంగా రిపోర్టులు పంపిస్తున్నారు మరియు బిల్లులు వాటి మంజూరు కు సంబంధించిన పూర్తి వివరాలను విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, కొత్తగూడెం ఎంఈఓ ప్రభు దయాల్ మరియు ఫైనాన్సు అధికారి శ్రీనివాస్ రావు లను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం మధ్యాహ్న భోజన పథకం అమలులో ఉన్న లోపాలను అధిగమిస్తూ మరింత సమర్థవంతంగా ఎలా అమలు చేయాలని విషయం కులం కషంగా చర్చించారు. మధ్యాహ్న భోజన పథకం మెరుగైన రీతుల్లో అమలయ్యేలా, బిల్లులు మరింత వేగంగా మంజూరు అయ్యేలా కార్యాచరణ ప్రణాళికను కలెక్టర్ స్వయంగా రూపొందించారు. ఈ మేరకు కలెక్టర్ మరింత సమర్థవంతంగా మధ్యాహ్న భోజన పథకం అమలు అయ్యేలా ప్రభుత్వానికి తగిన సిఫారసులు చేయనున్నారు.
ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలాజీ మరియు కార్యాలయ సిబ్బంది మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కులగణన సర్వే మరో దరఖాస్తులకు, అవకాశం

ఎంపీడీఓ చిన్న రెడ్డి

**ఫిబ్రవరి 16 ( సీ కే న్యూస్) చేగుంట:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకముగా నిర్వహించిన గత సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ కుల గణన సర్వేలో తాళం వేసిన ఇండ్లు, ఆసక్తి లేకపోవడం మొదలైన కారణాల వలన సర్వేలో పాల్గొనని కుటుంబాల వారు మళ్లీ సర్వే కోసం దరఖాస్తులు చేసుకోవాలని మండల ప్రజలను ఎంపీడీఓ చిన్న రెడ్డి ఒక ప్రకటనలో కోరారు. నేటి నుంచి ఈ నెల 28 తేదీ వరకు నమోదు చేసుకోవడం కొరకు ప్రభుత్వం మళ్ళీ అవకాశము కల్పించిందని, కావున సర్వే కాని కుటుంబాలు ఈ అవకాశం వినియోగించుకొనుటకు తేది 16.02.2025 నుండి 28.02.2025 వరకు ఉ. 10.00 గంటల నుండి సా. 5.00 గంటల వరకు ఎంపీడీఓ కార్యాలయములో ప్రజా పాలన సేవా కేంద్రంలో




దరఖాస్తులు ఉంచబడినవి. ఈ దరఖాస్తులు తీసుకొని వివరాలు నమోదు చేసి ఇవ్వలని ఎంపీడీఓ చిన్న రెడ్డి ప్రజలను కోరారు.

## కుల గణన సర్వేలో మున్నూరు కాపులకు తీరని అన్యాయం.



మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు పూదోట సూరిబాబు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఫిబ్రవరి 16,**
ఇటీవల రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్వహించిన కుల గణన సర్వేలో బీసీలలో అత్యధిక జనాభా కలిగిన మున్నూరు కాపుల సంఖ్యా బలాన్ని తగ్గించే విధంగా సర్వే నిర్వహించారని మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు పూదోట సూరిబాబు ఆరోపించారు. మున్నూరు కాపు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వద్దిరాజు రవిచంద్ర, రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ పిలుపు మేరకు మున్నూరు కాపు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. దుమ్ముగూడెం గ్రామంలో గాంధీ విగ్రహం వద్ద నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో ముందుగా గాంధీజీ విగ్రహం వద్ద నిరసన తెలుపుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షులు సూరిబాబు మాట్లాడుతూ దామాషా ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో 55 లక్షల పైచిలుకు మున్నూరు కాపు లు జనాభా కలిగి ఉన్నారని అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం 2014 సంవత్సరంలో 28 లక్షల జనాభా కలిగి ఉన్నారని లెక్కలు చెప్పగా , రేవంత్ రెడ్డి ప్రభుత్వం దానిని కుదించి 14 లక్షలు ఉన్నట్లు తప్పుల తడకగా కులగనన సర్వే నిర్వహించారని ఆయన ఆరోపించారు. కుల గణన రాజకీయ కుట్రలో భాగమేనన్నారు. తప్పుల తడకగా నిర్వహించిన కుల గణన సర్వే తిరిగి నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. త్వరలో హైదరాబాద్ నడిబొడ్డులో 10 లక్షల మందితో నిర్వహించే భారీ బహిరంగ సభకు మున్నూరు కాపు కుల బంధువులు అత్యధికంగా తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం మండల ఉపాధ్యక్షులు పత్తివాడ జగదీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి కొమ్ము బాలకృష్ణ, సంఘం సభ్యులు తుంపెల్లి ఏసురాజు, అల్లాడి వెంకటేశ్వరరావు, కెల్లా వేణుగోపాల్, మందా హరిబాబు, పిల్ల సతీష్, కెల్లా అశోక్, అయ్యప్ప రెడ్డి శ్రీధర్ , లంకా ప్రసాద్, కెల్లా పని కుమార్, కొండపల్లి నవీన్ , బైరెడ్డి విశ్వ తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ భూపతి రాజు జానకి రామరాజు కు సిపిఎం ఘన నివాళి.

నివాళులు అర్పించిన సిపిఎం జిల్లా నాయకులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 16,**సిపిఎం పార్టీ దుమ్ముగూడెం మండల నాయకులు కామ్రేడ్ భూపతి రాజు జానకి రామరాజు కు సిపిఎం ఘన నివాళి అర్పించింది. సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, ఏజే రమేష్ , మాజీ డిసిసిబి చైర్మన్ ఎలమంచి రవికుమార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి , కే బ్రహ్మాచారి, కారం పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఎలమంచి వంశీకృష్ణ,గడ్డం స్వామి, ఎం .చంద్రయ్య లు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కామ్రేడ్ భూపతి రాజు పార్టీ పట్ల అచంచల విశ్వాసంతో పని చేశారని అన్నారు. దుమ్ముగూడెం మండలంలో పార్టీ కార్యక్రమాల్లో భూపతి రాజు చురుకుగా పాల్గొనేవారు అని అన్నారు.ఆయన మరణం పార్టీకి, వారి కుటుంబానికి తీరని లోటని అన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్,కు చెరుకు శ్రీనివాస్ రెడ్డి కి శ్రీ మల్లన్న జాతర కు ఆహ్వాన పత్రం అందజేత,





**ఫిబ్రవరి 16, ( సీ కే న్యూస్) చేగుంట :**చేగుంట మండల పరిదిలోని ఇబ్రహీంపూర్ గ్రామం లో యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీ మల్లికార్జున (మల్లన్న )జాతర కు రావాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో నేడు తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ కు అలాగే దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి కి ఆహ్వాన పత్రిక అందచేశారు ఈ కార్యక్రమంలో చేగుంట మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్.కిసాన్ సెల్ అధ్యక్షుడు చౌదరి శ్రీనివాస్, దొరగొల్ల పోచయ్య,మఠం శ్రీశైలం,దొరగొల్ల గంగమల్లు, మఠం మల్లయ్య, ఎర్రగొల్ల యాదయ్య,దొరగొల్ల బిక్షపతి,చాకలి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సిఓఈ సెట్ విజయవంతం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 16,**
భద్రాచలం గిరిజన గురుకుల కళాశాలలో ఆదివారం నిర్వహించిన గిరిజన గురుకులాల సిఓఈ ఎంట్రన్స్ పరీక్ష విజయవంతంగా ముగిసింది. ఉభయ ఖమ్మం జిల్లా పరిధిలోని విద్యార్థిని,విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. మొత్తం 395 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా, 375 మంది పరీక్షలు రాశారని, 20 మంది గైర్హాజరయ్యారని సిఓఈ ఎంట్రన్స్ పరీక్ష చీఫ్ సూపర్డెంట్, భద్రాచలం గిరిజన గురుకుల కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ బి. పుణ్యవతి తెలిపారు. మొత్తం 14 మంది పరీక్షల ఇన్విజిలేటర్లు తమ విధులు నిర్వహించారు. గిరిజన గురుకులాల ప్రాంతీయ సమన్వయ అధికారి, రీజనల్ అబ్జర్వర్ కే.నాగార్జున రావు పరీక్షా కేంద్రాన్ని సందర్శించి వివరాల అడిగి తెలుసుకున్నారు. పరీక్ష సెంటర్ అబ్జర్వర్ గా బి. కృష్ణ వ్యవహరించారు. పరీక్ష ప్రశాంతంగా ముగిసింది.

## రెండు లక్షల 50 వేల రూపాయలు ఎల్ఓసి చెక్కు అందజేత.

గ్రామ శాఖ అధ్యక్షులు బొడిగ నరసింహ ఆధ్వర్యంలో.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 16.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లింగరాజుపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన గొలనుకొండ ప్రభాకర్ తండ్రి పెద్దపుల్లయ్య కొడుకు కొద్దిరోజుల కిందట అనారోగ్యం కారణంగా మెరుగైన వైద్యం కోసం పంజాగుట్ట నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు.
అట్టి విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బొడిగె నర్సింహా గౌడ్ చొరవతో, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో 250000/- రూపాయల ఎల్ఓసి చెక్కును గొలనుకొండ ప్రభాకర్ కొడుకువంశి కి ఎమ్మెల్యే నివాసంలో హైదరాబాదులో అందజేయడం జరిగింది

## ఎమ్మెల్యేను శివాలయం విగ్రహ ప్రతిష్టకు ఆహ్వానించిన ఆరూరు నాయకులు.




**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 16.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఆరూరు గ్రామంలో నూతనంగా శివాలయం విగ్రహ ప్రతిష్టాపనకు రావలసిందిగా అరూరు గ్రామ నాయకులు, తెలంగాణ ముద్దుబిడ్డ భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డినీ ఆహ్వానించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిట్టెడి జనార్దన్ రెడ్డి జిల్లా కిసాన్ సేల్ నాయకులు బండారు నరసింహారెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల శ్రీనివాస్,ఓబీసీ సెల్ వలిగొండ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి మత్స్యగిరి గుట్ట ధర్మకర్త బండి రవికుమార్ సింగల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి మోదాల వెంకటేశం పాల్గొని శివాలయ విగ్రహ ప్రతిష్టాపనకు రావలసినదిగా ఆహ్వానపత్రిక ఇవ్వడం జరిగినది.

## జ్వరంతో విద్యార్థి మృతి



**సికే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి షేక్ రహీమ్ :**
మండల పరిధిలో పేరూరు ఆశ్రమ పాఠశాల లో 8వ తరగతి చదువుతున్న సోయం వినీత్ (14) పేరూరు గ్రామంలో ఇంటిదగ్గర జ్వరంతో మృతి చెందాడు. ఆశ్రమ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న సోయం వినీత్ మంగళవారం జ్వరం రావడంతో హెల్ప్ టీచర్ జ్వరం టాబ్లెట్ ఇవ్వడంతో ఆ పూట జ్వరం తగ్గింది. రెండు రోజులు స్కూల్ కి సెలవు రావడంతో విద్యార్థి ఇంటికి వెళ్తానని వార్డెన్ దగ్గరికి వెళ్లి అడగగా ఆ విద్యార్థిని ఇంటికి పంపించారు. ఇంటికి వెళ్లిన వినీత్ కు మళ్లీ జ్వరం రావడంతో తన మేనమామ అయిన తల్లాడి శ్రీకాంత్ ధర్మారం ఆర్ఎంపీ వైద్యుడి దగ్గరికి తీసుకెళ్లి వైద్యం చేయించారు. అయినప్పటికీ జ్వరం తగ్గకపోవడంతో రాత్రి 10 గంటల సమయంలో ఏటూరునాగారం ఏరియా ఆసుపత్రి తీసుకెళ్తున్న క్రమంలో మృతి చెందినట్లు బంధువులు తెలిపారు.

## తాళ్లూరి పంచాక్షరయ్య నవ నవతి మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే తెల్లం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 16,**బూర్గంపాడు మండలం ఇరవెండి గ్రామంలో నవ నవతి కార్యక్రమంలో పాల్గొని తాళ్లూరి పంచాక్షరయ్యకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి వారి ఆశీర్వాదం తీసుకున్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, పలువురు ప్రముఖులు, మండల నాయకులు జిల్లాలో పెద్దాయన గా పిలవబడే తాళ్లూరి పంచాక్షరయ్య 93 వ జన్మదిన వేడుకలో పాల్గొనడం సంతోషకరంగా ఉందని తెలిపారు. భద్రాద్రి శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి ఆశీస్సులు తో మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని కోరుకుంటున్నాను. ఈ వేడుకలో మండల నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రముఖులు, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు...

## బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే కులగణన చెయ్యాలి

– సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 16,**కరకగూడెం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ మాట్లాడుతూ,
రాహుల్ గాంధీ కులం ఏమిటి అని అడుగుతున్న బిజెపి పార్టీ వారు ముందు దేశంలో కులగణన చేపట్టి రాహుల్ గాంధీ ఇంటికి వెళ్లి వారి కులం అడగాలని అన్నారు. రాహుల్ గాంధీ నానమ్మ,తండ్రి దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహా నేతల కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి రాహుల్ గాంధీ అని ,ఆయన కులం ఏమిటి అని మీకు తెలవదు అనుకుంటే ముందుగా మీ నాయకుడు దేశ ప్రధాని నరేంద్ర మోడీనీ అడగండి అని తెలిపారు. రాహుల్ గాంధీ కుటుంబం పై బిజెపి నాయకులు విషం చిమ్మే ప్రయత్నం చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. ఇప్పటికైన బిజెపి నాయకులు చరిత్ర తెలుసుకొని మాట్లాడాలని సూచించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించి పుస్తే మట్టెలను అంద చేసిన యువ నాయకులు సంద్రుగు శ్రీకాంత్



**ఫిబ్రవరి 16, (సి కె న్యూస్) చేగుంట:** 16, 02, 2025 ఆదివారం నాడు చేగుంట మండలంలోని వడియారం గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీమతి ,శ్రీ తిమ్మాయిపల్లి నరసమ్మ స్వామి ల ఏకైక కుమార్తె చి ,ల ,సౌ సౌజన్య వివాహమున కు . దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు యువ నాయకులు సంద్రుగు శ్రీకాంత్ పూస్తే మెట్టలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిక్షపతి, భాస్కర్, గడ్డమీద రఘుపతి, బొండ్ల నర్సింలు, బోయిని లోక్సత్తా నర్సింలు, జింక ఆంజనేయులు , అక్కనగరి సాయికుమార్ , మద్దూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్



**ఫిబ్రవరి 16,( సీ కే న్యూస్) చేగుంట**
చేగుంట పట్టణ ఆర్యవైశ్య సంఘం కోశాధికారి తొడుపునూరి నాగరాజు ద్వితీయ కుమారుడు కుష్వంత్, తనుజ ల వివాహ వేడుకల్లో పాల్గొన్న వేములవాడ శాసనసభ్యులు, కాంగ్రెస్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, అనంతరం వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమం లో ప్రముఖ సంఘసేవకుడు అయిత పరంజ్యోతి, చేగుంట సొసైటీ డైరెక్టర్ రఘురాములు, చలపతి,సుధాకర్,ఎల్లం,రామలింగం తదితరులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు

## సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఎస్ ఎస్ సీ విద్యార్థులకు టాలెంట్ టెస్ట్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 16,**
పాల్వంచ పట్టణంలోని బాలుర ఆశ్రమ పాఠశాలలో సేవాలాల్ ఉద్యోగ సేన రాష్ట్ర కన్వీనర్, టి ఎస్ టి టి ఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్యా బాబులాల్ నాయక్ ఆధ్వర్యంలో పాఠశాల హెచ్ఎం భద్రు నాయక్ అధ్యక్షాతన పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ నిర్వహించి బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి డి దీక్షిత్ రెండవ బహుమతి ఎస్ పార్థు గెలుచుకున్నారు.
ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గ్రీన్ ఎర్త్ సొసైటీ అధ్యక్షులు రమేష్ రాథోడ్ టిఎస్ టిటిఫ్ జనరల్ సెక్రెటరీ బాలకృష్ణ చౌహాన్ సేవాలాల్ సేన జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బద్రు నాయక్ సేవాలాల్ పాల్వంచ మండలా అధ్యక్షుడు పరమేష్ నాయక్ పాఠశాల ఉపాధ్యాయులు అనిత సునీత. లక్ష్మణ్ నాయక్ డీలర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## పేదల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.

టేకుల సోమవారం మాజీ ఎంపీటీసీ రేఖల ప్రభాకర్.



**సి కె న్యూస్ వలిగొండ మండలం, ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 16.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని టేకుల సోమవారం గ్రామం లో రేకల ప్రభాకర్ మీడియాతో మాట్లాడుతూ.
రాష్ట్రంలో కులగలనా సహాసోపేతం.
ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించనున్న కాంగ్రెస్ ప్రభుత్వం..
పేదల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం కాగా, ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత చరిత్ర ఆత్మకంగా నిలుస్తుందని.
పదేళ్ల పాలనలో బీసీ వాళ్లను పట్టించుకోని ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని, ఇకనైనా అసత్య ప్రచారాలు, సోషల్ మీడియాలో తప్పుడు మెసేజీలు మానుకొని అభివృద్ధి లో పాలుపంచుకోవాలని మాట్లాడినారు .

## స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన దుబ్బాక శ్రీనివాస్ రెడ్డి



**ఫిబ్రవరి 16, ( సీ కే న్యూస్) చేగుంట :**చేగుంట మండలం బోనాల కొండాపూర్ గ్రామం ఉన్నా శ్రీ లక్ష్మి నర్సింహా స్వామి వార్షికోఉత్సవాల్లో పాల్గొన్న దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, అనంతరం స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆలయ కమిటీ సభ్యులు వారిని శాలువాతో సన్మానించారు,
ఈ కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ సంఘ సేవకుడు అయిత పరంజ్యోతి,కాషాబోయిన భాస్కర్, సంద్రుగు శ్రీకాంత్, వెంకట్ రెడ్డి, గోపాల్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి, తోట రమేష్, అల్లి అంజిరెడ్డి, తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఆత్మీయ సమ్మేళనం లో పూర్వ విద్యార్థులు.




**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 16.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ.
చిట్యాల మండలం ఊరుమడ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో,
1997-98 సంవత్సరములో పదవ తరగతి బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా ఆ బ్యాచ్ లోని విద్యార్థులంతా తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆటపాటలతో అలరించారు విద్యాబుద్ధులను నేర్పిన గురువులను స్మరించుకున్నారు, పూర్వ విద్యార్థులంతా కలిసి చేదోడువాదోడుగా ఉంటూ కష్టసుఖాలలో పంచుకోవాలని అనుకున్నారు, ఈ ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు మేడ బోయిన మల్లయ్య ఉయ్యాల చంద్రశేఖర్ సంధానకర్తలుగా వ్యవహరించారు ఈ ఆత్మీయ సమ్మేళనంలో కుంభం ప్రభాకర్ ఐతరాజు లక్ష్మయ్య సుంకరి వెంకన్న అయితే గోని నరసింహ బాల గానీ కృష్ణయ్య సహా 45 మంది పూర్వ విద్యార్థులు కలిశారు మహిళలు 15 మంది తదితరులు పాల్గొన్నారు.

## (స్ట్రోమ్ వాటర్ డ్రైన్) వరద నీటి కాలువ, సీ సీ రోడ్ల నిర్మాణం పనులకు నేడు శంకుస్థాపన:-



**శేరిలింగంపల్లి సీకే న్యూస్** మియాపూర్ డివిజన్ అభివృద్ధికి బాటలు వేస్తూ రేపు అనగా 17/02/2025 మంగళవారం నాడు ఉదయం 10:00 గంటల నుండి పి ఏ సి చైర్మన్ శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు మరియు ఎస్ ఎన్ డి పి అధికారులతో కలిసి రూ.5 కోట్ల 60 లక్షల రూపాయల అంచనావ్యయం తో చేపట్టబోయే (స్ట్రోమ్ వాటర్ డ్రైన్) వరద నీటి కాలువ, సీసీ రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుంది.

**ప్రారంభోత్సవ వివరాలు**

1). శ్రీల గార్డెన్ కాలనీలో నీ వంశి గెలాక్సీ అపార్ట్మెంట్ సమీపంలో 18.00 లక్షల రూపాయల అంచనా వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు.

2). జయప్రకాష్ నారాయణ నగర్ ప్లాటినం స్కూల్ మెయిన్ రోడ్డు సమీపం లో 42.00 లక్షణ రూపాయల అంచనా వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు.

3).గురునాథం చెరువు నుండి పటేల్ చెరువు వరకు. 5 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మాణం చేపట్టబోయే (స్ట్రోమ్ వాటర్ డ్రైన్) వరదనీటి కాలువ నిర్మాణ పనులకు టి ఎన్ కాలనీలోని చర్చి సమీపంలో శంకుస్థాపన చేయడం జరుగుతుంది.

కావున మియాపూర్ డివిజన్ ప్రజలు, ప్రజాప్రతినిధులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు, పాత్రికేయ మిత్రులు, నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు ప్రతి ఒక్కరు తప్పకుండా పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని మనవి.

ఇట్లు

ఆరెక పూడి గాంధీ, పిఏసి చైర్మన్, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం

శేరిలింగంపల్లి నియోజకవర్గం

## పలు సమస్యలపై పిఏసి చైర్మన్ వినతి పత్రం అందజేసిన శిల్ప వ్యాలీ కాలనీవాసులు



**శేరిలింగంపల్లి సీకే న్యూస్**శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని శిల్ప వ్యాలీ కాలనీ వాసులు పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ని వివేకానంద నగర్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగినది.దీనిపై సానుకూలంగా స్పందించడం జరిగినది.

ఈ సందర్భంగా శిల్ప వ్యాలీ కాలనీ వాసులు మాట్లాడుతూ శిల్ప వ్యాలీ కాలనీ లో మౌలిక వసతులు కలిపించినదుకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నాం అని అదేవిధంగా శిల్ప వ్యాలీ కాలనీలో అంపూర్తిగా మిగిలిపోయిన సీసీ రోడ్ల ను వేయాలని,వరద నీటి కాల్వ మరియు యు జి డి పనులు చేపట్టాలని, మంచి నీటి వ్యవస్థ ను మెరుగుపర్చులని, విధి దీపాలను వ్యవస్థను ఏర్పాటు చేయాలని వినతి పత్రం ద్వారా కోరడం జరిగినది.

ఈ సందర్భంగా మాట్లాడుతూ త్వరలోనే కాలనీ లో పర్యటిస్తానని, శిల్ప వ్యాలీ కాలనీ లో నెలకొన్న అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని. కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతులు కలిపించామని, అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను, యు జి డి వరద నీటి కాల్వ నిర్మాణము పనులు అతి త్వరలో చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, ప్రజలకు ఇబ్బంది లేకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని అన్ని రోడ్ల ను దశల వారిగా చెప్పుటి పూర్తి స్థాయిలో రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, డ్రైనేజి వ్యవస్థను, మంచి నీటి వ్యవస్థను మెరుగుపరుస్తామని తెలియచేసారు.

అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల పనులు వెంటనే చేపట్టి ప్రజలకు ఉపశమనం కలిగేలా చూడలని అధికారులకు తెలియచేసారు.

మంచి నీటి సరఫరా లో అంతరాయం లేకుండా మెరుగైన మంచినీటి సరఫరా చేయాలని, అవసరమున్న చోట మంచి నీటి సరఫరా సమయం పెంచాలని , తక్కువ ప్రెజర్ తో వచ్చే చోట తగు చర్యలు తీసుకోవాలని జలమండలి అధికారులకు తెలియచేసారు.ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని అధికారులకు తెలియచేసారు . అదేవిధంగా ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని ,ఎల్లవేళలో మీకు అందుబాటులో ఉంటానని, మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని తెలియచేసారు.ఈ కార్యక్రమంలో శిల్ప వ్యాలీ కాలనీ వాసులు ధీరజ్, గౌతమ్, విద్య సాగర్, గోవర్ధన్ రెడ్డి, విజేందర్ రెడ్డి, సుబ్బారెడ్డి, దిలీప్, బాబు రావు,మణికంఠ , ఆనంద్,మోహన్,వినయ్, ప్రణీత్, మనోహర్, ప్రవీణ్, సంపత్, శోభన, బాల విష్ణు, భరత్, సాయి వినయ్, నవీన్ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా సంత్ సేవాలాల్ మహారాజు 286వ జయంతి

- జయంతి వేడుకలలో పాల్గొన్న ఆర్డిఓ దామోదర్ రావు



**భద్రాచలం సీకే న్యూస్**ఎందరో మహనీయులు పుట్టిన గడ్డ మన భారతదేశం అని దాంట్లో కారణ జనుముడు, బంజారా జాతి ఆరాధ్య దైవమైన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జాతిని ఒకే తాటిపై నడిపించిన మహనీయుడు సేవలాల్ మహారాజ్ అడుగుజాడ లో నడిచి ఆయన ఆశయ సాధనం కోసం ప్రతి గిరిజన బిడ్డ కృషి చేయాలని, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు అన్నారు.శనివారం భద్రాచలం పట్టణంలోని గిరిజన భవనంలో ఏర్పాటు చేసిన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి సందర్భంగా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం భద్రాచలం ఆధ్వర్యంలో భోగ బండారో కార్యక్రమం నిర్వహించిన కార్యక్రమానికి భద్రాచలం బంజారా కమిటీ సభ్యులతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ కార్యక్రమాని కి వచ్చిన ఆర్డీవో మరియు ముఖ్య అతిథులకు కమిటీ సభ్యులు బంజారా సాంప్రదాయపర కారం ఘనంగా స్వాగతం పలికారు. సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి, భోగ్ బండారో, వింతీ కార్యక్రమం బంజారా సోదరుల సమక్షంలో ప్రతిజ్ఞ చేసిన అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ జాతీ ఐక్యత కోసం అందరం పాటుపడాలని, పిలుపునిచ్చారు. లంబాడీలు దేవుడిగా భావించి సంత సేవాలాలును కొలుస్తారని, సేవాలాల్ జంతుబలికి తీవ్ర వ్యతిరేకి అని, తల్లి దండ్రులను మహిళలను గౌరవించాలని ప్రజలకు ఆయన బోధించారు. ప్రకృతిని వన్యప్రాణులను పరిరక్షించడం ద్వారా మానవజన్మ సార్థకత చేకూర్చుకోవాలని సూచించేవారని, ఒక సంఘ సంస్కర్త, ప్రకృతి ప్రేమికుడు ఆధ్యాత్మిక గురువు, బంజారాల సంస్కృతి సాంప్రదాయాల పరి రక్షకుడు, జాతి ఉద్దారకుడు, భారత దేశంలో 10 కోట్ల కు పై చిలుకు జనాభా కలిగిన బంజారాలు ప్రతి సంవత్సరం సేవాలాల్ జయంతిని జరుపుకుంటున్నారని అన్నారు.చత్రపతి శివాజీ, గురునానక్ , గౌతమ బుద్ధుడి లాంటి మహనీయులు ప్రజల జీవన విధానం కొరకు ఏ విధంగా పాటుపడ్డారో, లంబాడి బంజారా తెగల జీవన విధానం బాగుపడటానికి ఆయన చేసిన కృషి ఎనలేనిదని, అటువంటి మహనీయుల కోవకు చెందిన వాడే సంత్ సేవలల్ మహా రాజ్ అని, మన భారత దేశంలోనే కాక కర్ణాటక నుండి ఉత్తరప్రదేశ్ వరకు రాజస్థాన్ నుండి తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో ఉన్న బంజారా జాతి జీవన విధానం కొరకు ఆయన పాటుపడ్డారని, దేశంలోని గోరు బంజారాల కు స్ఫూర్తిని నింపిన మహానుభావుడు అని, సంచార జీవితం నుండి ప్రతి బంజారా తెగలను తండ జీవితం వైపు మళ్ళించారని, మద్యం మాంసాలను మాన్పించే ప్రయత్నం చేశాడని, బంజారా తెగల అభివృద్ధికి దేశమంతటా సంచారం చేసి హితబోధ చేశాడని ఆయన అన్నారు.అనంతరం గిరిజన సాంప్రదాయ నృత్యమైన బంజారా డాన్స్ ను, పాఠశాల విద్యార్థినిలు ప్రదర్శించిన నృత్యాలను వారు తిలకించి ఆనందించారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆర్ డి ఓ డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గన్య, దుమ్ముగూడెం తహసీల్దార్ మామిది అశోక్, ఏ టీ డి ఓ అశోక్, సి.సి రామ్ నాయక్, కల్లూరి వెంకటేశ్వర్లు, భద్రాచలం బంజారా సంఘ నాయకులు బాదావత్ బ్యాన్సీ లాల్, వాంకుడో కృష్ణ నాయక్, గోవింద్, భూక్యా రంగా, భూక్యా బాల్య నాయక్, బాణోత హరీష్ చంద్ర నాయక్, బాణోత్ రాముడు, బోద వీరన్న, భూక్యా శ్వేత, భూక్యా రంజిత్, ఎల్ వెంకటేశ్వర్లు, భూక్యా వెంకటేశ్వర్లు, మలోత్ భీమా, భూక్యా సాయి కౌశిక్, దేవ, రవి,మోహన్ లాల్,తర చంద్, , నాగులు, బి.వీరన్న ,బిచ్చు, తేజవత్ బలు, సరియా, ప్రిన్సిపాల్ వీరు నాయక్, కోటేశ్, బానోత్ మధర్, బాదావత్ రాంబాబు, బానోత్ హర్జి, భూక్యా సింధు, మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిభిరంలో పాల్గొన్న: కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి...



**ఎల్బీనగర్, సీకే న్యూస్**హయత్ నగర్ లోని కమలనగర్ సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం సభ్యులు సుప్రజ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిభిరంలో ముఖ్యఅతిధిలుగా స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.. వయసులో పెద్దవారైన్నపటికి ప్రతినిత్యం చురుకుగా ఉంటూ సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్న కమలనగర్ సీనియర్ సిటిజన్స్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ యొక్క వైద్య శిభిరంలో %ద్రీ%(రక్తపోటు), షుగర్, ఈసిజి, వివిధ వైద్య పరీక్షలు చైయడం జరుగుతుందని, కావున కాలనీవాసులందరు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కాలనీవాసులకి తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ సర్కిల్ ఆసరా కమిటి ఉపాధ్యక్షులు పాట్టి యాది రెడ్డి, సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సారంగం, కాలనీ ప్రధాన కార్యదర్శి సుబ్బారావు, కాలనీ మహిళలు సంక్షేమ సంఘం అధ్యక్షురాలు పూలమ్మ, బీజేపీ డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీను, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం సభ్యులు గోవర్ధన్, విట్టల్, అచ్చయ్య, సత్య మూర్తి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## విజిబుల్ పోలీసింగ్ తో ప్రజల భద్రతకు భరోసా.



**ఎమ్మిగనూరు సీకే న్యూస్** విజిబుల్ పోలీసింగ్ ను మరింత బలోపేతం చేయాలని జిల్లా పోలీసులకు కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశించారు.

జిల్లా ఎస్పీ ఆదేశాలతో ఆదివారం కర్నూల్ పోలీసులు విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు.

విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా వాహనాలు తనిఖీ చేపట్టి రోడ్డు భద్రత పై అవగాహన చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు.

ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు .

కార్ల డ్రైవర్లు సీటు బెల్టు వేసుకోవాలన్నారు. సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవింగులకు దూరంగా ఉండాలన్నారు. పరిమితికి మించి ప్రయాణీకులను ఆటోలలో తరలిస్తే చర్యలు తప్పవని సూచించారు.

రహదారి భద్రత నియమాల ఉల్లంఘనలపై పోలీసులు చర్యలు చేపట్టారు.

## క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేత



**చౌటుప్పల్. సీకే న్యూస్**జేజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ సీజన్ 3 లో భాగంగా ఆదివారం ఫైనల్ మ్యాచ్ భాను వారియర్స్, జగన్నాథ్ జాగ్వర్ మధ్య రసవత్తరంగా ఉత్కంఠ వాతావరణంలో జరుగగా భాను వారియర్స్ ఫైనల్ మ్యాచ్ గెలిచి మొదటి బహుమతిని గెలుచుకోవడం జరిగినది. మొదటి బహుమతిని వరగంటి భాను ప్రకాష్ గౌడ్ స్పాన్సర్ చేయడం జరిగినది. అలాగే రన్నరప్ గా జగన్నాథ్ జాగ్వర్ నిలిచి రెండవ బహుమతిని గెలుచుకోవడం జరిగినది. జే జే ఆర్ ఫౌండేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ విజేతలకు వారి చేతుల మీదుగా అందచేయడం జరిగినది. మొదటి బహుమతిగా 40 వేల రూపాయలు నగదు,ద్వితీయ బహుమతిగా 20 వేల రూపాయల నగదు అందజేశారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, బొబ్బిళ్ళ మురళి, మాజీ కౌన్సిలర్ బాబా షరీఫ్, క్రికెట్ అభిమానులు ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ పునర్నిర్మాణ, విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం...



**ఎల్బీనగర్, ఫిబ్రవరి 16, న్యూస్ ఇండియా ప్రతినిధి:-** శ్రీశ్రీశ్రీ హయత్ నగర్ రేణుక ఎల్లమ్మ దేవాలయ పునర్నిర్మాణ, విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలు అష్టైశ్వర్యాలతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఉగాది ఎల్లప్ప, డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీను, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సంఘీ అశోక్, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిమ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ రశ్మిత ఆధ్వర్యంలో



**న్యూస్ ఇండియా (రిపోర్టర్ జైపాల్ ఫిబ్రవరి 16)** మేడ్చల్ హైదరాబాద్ జవహర్ నగర్ వివరాల్లోకి వెళితే దివ్యాంగురాలు తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి, సభ్యురాలు ప్రమీల సింగల్ మథర్ తనయురాలు వివాహం పెద్దలు నిర్ణయించారు. ఈ వివాహానికి సహాయం కోరగా పెళ్లికి సంబంధించిన బీరువా సామాను తో పాటు, తోచిన నగదు సహాయం తదితర సామాగ్రి ప్రతిమ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ రశ్మిత ఆధ్వర్యంలో అందజేశారు. ప్రతిమ చారిటబుల్ ట్రస్ట్ తరపున ఫౌండర్ రశ్మిత, చేదేండ్ల సురేందర్ వెంకట్ లను అభినందించారు. సహాయంతో రానున్న రోజుల్లో మరిన్ని సేవలు చేయాలను అందించాలని దివ్యాంగుల కోరారు.

# దారుణం... అదనపు కట్నం ఇవ్వలేదని కోడలికి హెచ్ఐవీ అంటించారు!

**హైదరాబాద్** : అదనపు కట్నం కోసం మహిళలపై జరుగుతున్న దాడుల గురించి చెప్పే పనిలేదు! ఇలాంటి ఘటనలు ఇటీవల కాస్త తగ్గుముఖం పట్టినట్లున్నాయని భావించిన ప్రతిసారీ ఒక్కో ఘోరం వెలుగు చూస్తుంటుందని చెబుతుంటారు. ఈ నేపథ్యంలో.. అదనపు కట్నం కోసం కోడలికి హెచ్ఐవీ కలుషిత ఇంజెక్షన్ ఇచ్చిన అత్తమామల ఘటన తాజాగా తెరపైకి వచ్చింది.అవును... ఎన్నిసార్లు అడిగినా అదనపు కట్నం ఇవ్వకపోవడంతో తమ కోడలికి హెచ్ఐవీ వైరస్ తో కలుషితమైన ఇంజెక్షన్ ఇచ్చారు అత్తమామలు. ఈ విషయం తెలుసుకున్న మహిళ తండ్రి స్థానిక కోర్టును ఆశ్రయించడంతో ఈ దారుణం వెలుగులోకి వచ్చింది. అత్యంత దరుణమైన ఈ ఘటన ఉత్తరాఖండ్ లోని హరిద్వార్ లో జరిగింది.వివరాల్లోకి వెళ్తే... ఉత్తరప్రదేశ్ కు చెందిన యువతికి 2023 ఫిబ్రవరి 15న ఉత్తరాఖండ్ లోని హరిద్వార్ కు చెందిన అభిషేక్ తో వివాహమైంది. ఈ సందర్భంగా వరుడికి రూ.15 లక్షల నగదు కట్నంగా ఇచ్చారు. ఈ క్రమంలో వీరి సంసారం సాఫీగానే సాగినట్లు అనిపించింది. అత్తింటివారు అమ్మాయిని బాగానే చూసుకున్నారు!ఈ క్రమంలో... కొంతకాలం తర్వాత స్కార్పియో కారు కొనడానికి పుట్టింటి నుంచి మరో పాతిక లక్షల రూపాయలు తీసుకురావాలని కోడలిని వేధించడం మొదలుపెట్టారు అత్తామామలు. దీంతో... తాము అంత మొత్తం ఇచ్చుకోలేమని యువతి తల్లితండ్రులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఆగ్రహించిన అత్తామామ.. కోడలిని ఇంటి నుంచి గెంటేశారు.

అనంతరం ఊరి పెద్దల సమక్షంలో వారికి నచ్చజెప్పి యువతిని తిరిగి కాపురనికి పంపించారు. ఆ పంచాయతీలో బాగానే తలాడించిన అత్తమామలు.. మళ్లీ మొదటకు వచ్చారు. అదనపు కట్నం కోసం ఆమెను మానసికంగా, శారీరకంగా వేధించారు. ఈ సమయంలో.. తమ కుమారుడికి మరో వివాహం చేయాలనే ఉద్దేశ్యంతో ఆమెను హత్య చేసేందుకు కుట్ర పన్నారు.ఇందులో భాగంగానే... కోడలికి హెచ్ఐవీ తో కలుషితమైన ఇంజెక్షన్ చేశారు. దీంతో... ఆమె ఆరోగ్యం క్షీణించడం మొదలయ్యింది. ఈ నేపథ్యంలో ఆమెను ఆస్పత్రికి తీసుకెళ్లి పరీక్షలు చేయగా.. హెచ్ఐవీ సోకినట్లు వైద్యులు నిర్ధారించారు. ఇదే సమయంలో.. భర్త అభిషేక్ కు హెచ్ఐవీ నెగిటివ్ గా తేలిందని ఆమె తండ్రి వెల్లడించారు.దీంతో.. ఆమె అత్తమామలపై తాము పోలీసులకు ఫిర్యాదు చేశామని తెలిపారు. అయితే.. వారు నిందితులపై ఎలాంటి చర్యలూ తీసుకోకపోవడంతో బాధితురలు స్థానిక కోర్టును అశ్రయించిందని.. కోర్టు ఆదేశల మేరకు పోలీసులు వారిపై పలు సెక్షన్స్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారని తెలిపారు. ఈ విషయం వెలుగులోకి రావడంతో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# రైల్వే మంత్రి రాజీనామా చేయాల్సిందేనా ?

గతంలో ఎన్నడూ లేని విధంగా ఎన్డీయే ప్రభుత్వ హయాంలో వరస రైలు ప్రమాదాలు జరుగుతున్నాయి. అవి కూడా పెద్ద ఎత్తున ప్రాణ నష్టాన్ని కలిగిస్తున్నాయి. దేశంలో దిగ్భ్రాంతి కలిగించే విధంగా రైల్వే వ్యవస్థ వల్లనే ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని అంటున్నారుభారతీయ రైల్వే వ్యవస్థకు ప్రపంచంలోనే అతి పెద్ద వ్యవస్థగా ఉంది. అతి తక్కువ ధరకు సదూర ప్రాంతాలకు వేగంగా చేర్చడంలో రైల్వే వ్యవస్థను మించినది వేరేది లేదు. ఇదిలా ఉంటే భారతీయ రైల్వేలో నిర్లక్ష్యం ఉదాశీనత కొంత మేర ఉందని విమర్శలు ఉన్నాయి.వాటి ఫలితంగానే ప్రమాదాలు జరుగుతున్నాయని అంటున్నారు. తాజాగా చూస్తే న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో శనివారం రాతి జరిగిన తొక్కిసలాటలో ఏకంగా 18 మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రయాగ్‌రాజ్ వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైలు 14వ నంబర్ ప్లాట్‌ఫాంపై ఉండటంతో కుంభమేళాకు వెళ్లే భక్తులు అక్కడకు చేరుకున్నారు. అయితే, కుంభమేళాకే వెళ్లే స్వతంత్ర సేనాని ఎక్స్‌ప్రెస్, భువనేశ్వర్ రాజధాని ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆలస్యం కావడంతో వాటి కోసం వచ్చిన ప్రయాణికులు కూడా అదే సమయంలో 12, 13, 14 నంబర్ ప్లాట్‌ఫ్లాంపై ఉండటంతో ఒక్కసారిగా రద్దీ పెరిగి తొక్కిసలాట చోటుచేసుకుందని చెబుతున్నారు.

మహా కుంభమేళ ఆఖరి దశకు చేరుకుంటున్న నేపథ్యంలో రైల్వే శాఖ ప్రత్యేక రైళ్ళు వేసినా చాలడం లేదు. మరో వైపు సమాచార లోపం కూడా వ్యవస్థలో నిర్లక్ష్యానికి అద్దం పడుతోందని విపక్షాలు అంటున్నాయి. ఇక చూస్తే కనుక రద్దీని అంచనా వేశామని అయితే అంతా క్షణాల్లో జరిగిపోయింది రైల్వే పేర్కొంది. ఈ ఘటనపై అత్యున్నత స్థాయి విచారణకు ఆదేశించినట్టు రైల్వే శాఖ తెలిపింది.వీటిని పక్కన పెడితే రైల్వే శాఖ నిర్వహణ తీరు గడచిన పదేళ్ల కాలంలో ఎలా ఉందో చెప్పడానికి అన్నట్లుగా దేశంలో అనేక ప్రమాదాలు జరిగాయి. బిజెపి నేతృత్వంలోని ఎన్డీయే పాలనలో ఈ ప్రమాదాల సంఖ్య 638 నమోదైంది.రైల్వే ప్రమాదాలు అంతకు ముందుతో పోలిస్తే ఇవే తక్కువగా ఉన్నాయని అంటున్నా ఈ ప్రమాదాలు కూడా ఇంకా తగ్గించి ప్రజలకు సురక్షితమైన ప్రయాణం అందించలేరా అన్న చర్చ సాగుతోంది. అదే సమయంలో రైల్వే వ్యవస్థలో పేరుకుపోయిన ఉదాశీనతకు కూడా తగిన పరిష్కారం చూపాల్సి ఉందని అంటున్నారు.

ఇక చూస్తే ఢిల్లీలో జరిగినది తొక్కిసలాట. దాని వెనక రైల్వే శాఖ నిర్లక్ష్యమే కనిపిస్తోంది. సరైన సమాచారం అందించలేకపోవడం తో పాటు రద్దీని సైతం అంచనా వేయలేకపోవడం ప్రయాణీకులకు అవసరమైన రైళ్ళను అందుబాటులోకి తీసుకుని రాలేకపోవడం వంటివి ఉన్నాయి.వీటి మీద విపక్షాలు అయితే గట్టిగానే విమర్శలు చేస్తున్నాయి. రైల్వే మంత్రి రాజీనామా అని కూడా డిమాండ్ వస్తోంది. అయితే రైల్వే మంత్రి రాజీనామా అన్నది రాజీకీయ పరమైన డిమాండ్. దాని కంటే ముందు రైల్వే వ్యవస్థలోని లోపాలను సక్రమంగా చక్కదిద్దాల్సిన అవసరం ఉందని అంటున్నారు. గతంతో పోలిస్తే కేంద్ర ప్రభుత్వం భారతీయ రైల్వేల కోసం రైలు భద్రత కోసం రూ.1,78,012 కోట్ల దాకా గడచిన ఆర్థిక సంవత్సరంలో కేటాయించింది. అలాగే సగటు వార్షిక వ్యయం రూ. 17,801 కోట్లగా ఖర్చు చేస్తోంది.వీటితో పాటు రైల్వే వ్యవస్థను మరింత పటిష్టం చేయాల్సిన అవసరం అయితే ఉందని తాజా ఉదంతం తెలియచేస్తోంది. ఏది ఏమైనా అమాయక ప్రజలు తొక్కిసలాటలో ప్రాణాలను కోల్పోవడం మాత్రం అత్యంత బాధాకరం. ఇది రైల్వే వ్యవస్థకు కూడా అవమానకరమే అని అంటున్నారు.

# బీజేపీ కొత్త నినాదం - ట్రిపుల్ ఇంజిన్ సర్కార్!

**హైదరాబాద్** : ఎన్నికల్లో బీజేపీ పాపులర్ నినాదం డబుల్ ఇంజిన్ సర్కార్.. ఇలా ప్రచారం చేసుకునే దేశంలో 15 రాష్ట్రాల్లో ప్రభుత్వాలను స్థాపించింది బీజేపీ. అదేవిధంగా మరో ఐదు రాష్ట్రాల్లో బీజేపీ భాగస్వామ్య కూటమి అధికారంలో కొనసాగుతోంది. ఈ రాష్ట్రాల్లో అధికారం సాధించేందుకు బీజేపీ ఎక్కువగా డబుల్ ఇంజిన్ సర్కార్ స్థాపించాల్సిన అవసరం ఉందనే ప్రచారం చేసింది. అయితే ఇప్పుడు డబుల్ ఇంజిన్ సర్కారు బదులుగా ట్రిపుల్ ఇంజన్ అంటూ కమల నాథులు కొత్త పల్లవి ఎత్తుకున్నారు. అదేంటి కేంద్ర, రాష్ట్రాల్లో ఒకే పార్టీ ప్రభుత్వం ఉండటమే డబుల్ ఇంజిన్ కదా.. మరి ట్రిపుల్ ఇంజన్ ఏంటా? అని అనుమానిస్తున్నారా? అయితే ఈ కథనం పూర్తిగా చదవండి..

దేశంలో 2014లో బీజేపీ అధికారంలోకి వచ్చాక.. రాష్ట్రాల్లోనూ కాషాయ జెండా ఎగరేయాలని ప్రధాని మోదీ ప్లాన్ చేశారు. కేంద్రంలో అధికారం వచ్చిన నుంచి గత పదేళ్లుగా జరిగిన ఎన్నికల్లో బీజేపీకి కాస్త బలం ఉన్నా, ఆ రాష్ట్రంలో కమలం జెండా ఎగిరేలా వ్యూహ రచన చేశారు. ప్రధాని మోదీ, హెూంమంత్రి అమిత్ షా రాజకీయ చతురతతో దేశవ్యాప్తంగా కమలం హవా కొనసాగింది. 2014 నుంచి తాజాగా ఢిల్లీ అసెంబ్లీకి జరిగిన వరుస ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వాలు మెజార్టీ రాష్ట్రాల్లో కొలువుదీరాయి. మొత్తం 28 రాష్ట్రాలకు 15 చోట్ల బీజేపీ ప్రభుత్వాలే పాలిస్తున్నాయి.

డబుల్ ఇంజిన్ సర్కారు ఉంటే నిధుల విడుదలలో సమస్య ఉండదని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేసి అభివృద్ధిని పరుగులు పెట్టించవచ్చని ప్రతి ఎన్నికల్లోనూ ప్రచారం చేసేవారు బీజేపీ నేతలు. వారి మాటలను ప్రజలు విశ్వసించి పట్టం కట్టారు.




అయితే ఇప్పుడు బీజేపీ ప్రచారాన్ని మరింత విస్తరించింది. డబుల్ ఇంజన్ పోయి ట్రిపుల్ ఇంజన్ సర్కారు తెద్దామంటూ ప్రజలకు పిలుపునిస్తోంది.అయితే ట్రిపుల్ ఇంజిన్ ఏంటన్న సందిగ్ధత చాలామందిలో కనిపిస్తోంది. దీనికి తనదైన స్టైల్ లో సమాధానం చెప్పారు ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు వీరేందర సచ్ దేవ్. ఢిల్లీ రాష్ట్ర అసెంబ్లీలో సుదీర్ఘ కాలం తర్వాత గెలిచిన బీజేపీ.. ఇప్పుడు తన నెక్స్ట్ టార్గెట్ ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ అంటోంది. ప్రస్తుతం ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ఆప్ చేతిలో ఉంది. వచ్చే ఏప్రిల్ లో కార్పొరేషన్ ఎన్నికలు జరగనున్నాయి. ఎలాగూ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించిన ప్రజలు.. కార్పొరేషన్ లోనూ గెలిపించి ట్రిపుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పాటు చేసేలా మద్దతు పలకాలని బీజేపీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్ దేవ్ పిలుపునిస్తున్నారు.ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలిచిన తర్వాత ఆప్ పార్టీకి చెందిన ముగ్గురు కార్పొరేటర్లు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన ఢిల్లీ ప్రజలకు ట్రిపుల్ ఇంజిన్ సర్కార్ సాధనకు మద్దతు పలకాలని పిలుపునివ్వడం పొలిటికల్ సర్కిల్స్ లో చర్చకు దారితీసింది. ఏదైనా కమలనాథులు అనుకుంటే సాధించేవరకు విశ్రమించరని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు రుజువు చేశాయి. దాదాపు 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ గద్దెపై జెండా ఎగరేసిన కమలం నేతలు నెక్స్ట్ తమ గురి కార్పొరేసన్ అంటున్నారు. మరి వారి ఆశలు ఫలిస్తాయా? డబుల్ ఇంజిన్ సర్కారుకు ఓటు వేసిన ప్రజలు.. ట్రిపుల్ ఇంజిన్ ప్రచారానికి మద్దతుగా నిలుస్తారో? లేదో? చూడాల్సివుంది.

# ప్రత్యర్థికి పదవి.. చక్రం తిప్పిన యనమల

**హైదరాబాద్** : టీడీపీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ యనమల రామకృష్ణుడు చాలా కాలం తర్వాత తన రాజకీయ చతురత ప్రదర్శించారు. దాదాపు 20 ఏళ్ల తర్వాత తునిలో టీడీపీ జెండా ఎగరేసిన యనమల.. ఇప్పుడు మున్సిపాలిటీలోనూ పాగా వేసేలా పావులు కదుపుతున్నారు. ముఖ్యంగా తన చిరకాల రాజకీయ ప్రత్యర్థి, తుని మాజీ ఎమ్మెల్యే దాడిశెట్టి రాజాకు పదవి వచ్చిన రోజే ఆయనను రాజకీయంగా దెబ్బతీశారు. దీంతో తుని రాజకీయం ఆసక్తికరంగా మారింది.తుని మాజీ ఎమ్మెల్యే దాడిశెట్టి రాజాను రెండు రోజుల క్రితమే కాకినాడ వైసీపీ జిల్లా అధ్యక్షుడిగా ఆ పార్టీ నియమించింది. వరుసగా మూడుసార్లు తుని నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన దాడిశెట్టి రాజా, గత ప్రభుత్వంలో మంత్రిగానూ పనిచేశారు. ఇక 2004 నుంచి 2019 వరకు జరిగిన వరుస ఎన్నికల్లో ఇక్కడ నుంచి టీడీపీకి ఎదురుదెబ్బలే తగిలాయి. గత ఎన్నికల్లో తుని నుంచి వైసీపీ అభ్యర్థిగా రాజా పోటీ చేయగా, ఆయనపై యనమల కుమార్తె దివ్య పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచారు. ఇలా దాదాపు 20 ఏళ్ల తర్వాత తుని సీటు టీడీపీ వశమైంది.

అయితే చంద్రబాబు 4.0 ప్రభుత్వంలో యనమలకు షాక్ తగిలింది. ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్న ఆయన పదవులపై ఆశ వదులుకోలేదు. 1995లో చంద్రబాబు తొలిసారి సీఎం అయిన నుంచి యనమల కీలక పదవులు నిర్వహించారు. ముఖ్యంగా ఆర్థిక మంత్రిగా చంద్రబాబు ప్రభుత్వానికి వెన్నుదన్నుగా నిలిచేవారు యనమల. అయితే ప్రస్తుత ప్రభుత్వంలో ఆయన పాత్ర ఏమీ లేకపోవడంతో పార్టీపై అసంతృప్తిగా ఉన్నారని ప్రచారం జరిగింది. దీనికితోడు గత ఏడాది డిసెంబరులో కాకినాడ సెజ్ భూములను రైతులకు తిరిగి



ఇచ్చేయాలని లేఖ రాశారు. అదే సందర్భంగా ఆయన కొన్ని వివాదాస్పద విమర్శలు చేయడంతో ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఆయన గ్యాప్ వచ్చినట్లు అనుమానాలు వ్యాపించాయి.

ఈ నేపథ్యంలో తాను పార్టీకి విధేయుడినని చెప్పుకున్న యనమల.. తన విధేయుత చాటుకునేందుకు తగిన సమయం కోసం వేచిచూశారని చెబుతున్నారు. అయితే తుని మున్సిపల్ వైస్ చైర్మన్ ఉప ఎన్నికకు కొద్దిరోజుల క్రితం షెడ్యూల్ విడుదలైంది. అయితే మున్సిపాలిటీలో వైసీపీకి బలం ఉండటంతో ఆ ఎన్నిక యనమలకు సవాల్ గా మారింది. ఇక ఇదే సమయంలో ఆయన రాజకీయ ప్రత్యర్థి మాజీ మంత్రి దాడిశెట్టి రాజాకు వైసీపీ ప్రమోషన్ ఇచ్చింది. దీంతో ఇటు సొంత పార్టీలో ప్రత్యర్థులకు.. చిరకాల రాజకీయ ప్రత్యర్థికి ఒకేసారి షాక్ ఇవ్వాలని భావించిన యనమల.. వైసీపీ కౌన్సిలర్లతో ఆపరేషన్ ఆకర్ష్ స్టార్ట్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముగ్గురు కౌన్సిలర్లను పార్టీలో చేర్చుకున్నారు. ఇక తాజాగా ఒకేసారి పది మందికి టీడీపీలో చేర్చుకుని మున్సిపాలిటీలో ఆధిపత్యం సాధించారు. దీంతో త్వరలో జరిగే వైస్ చైర్మన్ ఎన్నికలో టీడీపీ విజయం సాధించే అవకాశాలు కనిపిస్తున్నాయంటున్నారు. చాలా కాలం నుంచి స్థానిక రాజకీయాలపై పెద్దగా ఫోకస్ చేయని యనమల ఇప్పుడు పట్టుబిగించడంతో వైసీపీ నేతలు షాక్ తిన్నారు. ఏదైనా యనమల రాజకీయ చతురతలో వాడి తగ్గలేదని నిరూపించారు.

# తెరపైకి 'ఫ్రెంచ్ చక్రవర్తి' ప్రస్థావన... ట్రంప్ నిజమైన నియంతా..?



**హైదరాబాద్** : రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న పలు నిర్ణయాలు తీవ్ర వివాదాస్పదమవుతోన్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా... జన్మతః పౌరసత్వం రద్దు నుంచి మొదలు ట్రంప్ నిర్ణయాలు తీసుకుంటూ చేసిన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లు ఇప్పుడు వ్యాజ్యాలను ఎదుర్కొంటున్నాయి. ఈ సమయంలో ఆయన పెట్టిన ఓ పోస్ట్ వైరల్ గా మారింది.అవును... అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి నిత్యం పదుల సంఖ్యలో ఎగ్జిక్యూటివ్ ఆర్డర్స్ పై సంతకాలు చేస్తున్నారు డొనాల్డ్ ట్రంప్. వీటిలో ప్రధానంగా బర్త్ రైట్ సిటిజన్ షిప్ తో పాటు యూఎస్ ఆర్మీలో పనిచేయకుండా నిషేధం విధించడం, ప్రభుత్వ నియామకాలపై బ్యాన్, క్యాపిటల్ హిల్ పై దాడిచేసిన వారికి క్షమాభిక్ష పెట్టడం, డోజ్ కు కీలక బాధ్యతలు అప్పగించడం ఇందులో ప్రధానం.ఈ నేపథ్యంలో... ఆయన పలు వ్యాఖ్యలను ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే పలు నిర్ణయాలపై కోర్టులు స్టేలు విధించినట్లు చెబుతున్నారు. ఈ సమయంలో... అమెరికా రాజ్యాంగానికి విరుద్ధంగా ఆయన నిర్ణయాలు తీసుకుంటున్నారని పలువురు విమర్శిస్తున్నారు. ఈ సమయంలో సోషల్ మీడియా ట్రూత్ వేదికగా డొనాల్డ్ ట్రంప్ ఓ పోస్ట్ పెట్టారు.

ఈ పోస్టులో ఫ్రెంచ్ చక్రవర్తి నెపోలియన్ వ్యాఖ్యలను ప్రస్థావించారు. ఇందులో భాగంగా... "తన దేశాన్ని రక్షించేవాడు ఎటువంటి చర్యలు తీసుకున్నా.. అది చట్టాల్ని ఉల్లంఘించినట్లు కాదు" అనే వ్యాఖ్యలను సోషల్ మీడియాలో షేర్ చేశారు. దీంతో... నెపోలియన్ ను ప్రస్థావిస్తూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడంతో.. ఆయన తన చర్యలను సమర్థించుకున్నట్లు స్పష్టమవుతోంది.

వాస్తవానికి ఫ్రాన్స్ ను పరిపాలిస్తున్న సమయంలో.. తన నిరంకుశ పాలనను సమర్థిస్తూ నెపోలియన్ తరచూ ఈ వ్యాఖ్యలను చేసేవారంట. ఈ నేపథ్యంలోనే స్పందించిన కాలిఫోర్నియా సెనేటర్ ఆడమ్ షిఫ్ ఎక్స్ వేదికగా స్పందిస్తూ... అమెరికా అధ్యక్షుడు నిజమైన నియంతలా మాట్లాడారు అని రాసుకొచ్చారు.

ఇలా ట్రంప్ తాను తీసుకుంటున్న నిర్ణయాలను సమర్థించుకోవడానికి అన్నట్లు చేస్తోన్న వ్యాఖ్యల నేపథ్యంలో నెపోలియన్ వ్యాఖ్యలను ఉటంకించడంతో.. ప్రెసిడెంట్ కు ఆ ఫ్రెంచ్ చక్రవర్తే ఆదర్శమా అనే చర్చకు డెమోక్రాట్లు తెరలేపారని అంటున్నారు.

# మూడేళ్ల తర్వాత అద్దంలా మారిన గుంటూరు రోడ్డు

**అప్పుడు గుంతలమయం.. ఇప్పుడు అద్దంలా మెరిసిపోతున్న వైనం**

**ఏటీ అగ్రహారం ప్రధాన రహదారి పనులు పూర్తి**

**రూ. 3 కోట్లతో రోడ్డు నిర్మించిన కూటమి సర్కారు**

**హైదరాబాద్** : వైసీపీ ప్రభుత్వ హయాంలో గుంతలమయంగా మారిన గుంటూరు రోడ్డును కూటమి సర్కారు అద్దంలా తీర్చిదిద్దింది. మూడేళ్లుగా ఏటీ అగ్రహారం పరిసర వాసులు పడుతున్న కష్టాలకు చెక్ పెట్టింది. రూ. 3 కోట్లతో రోడ్డుకు మరమ్మతులు చేయించింది. మధ్యలో డివైడర్ ఏర్పాటు చేసి ప్రజల కష్టాలను తీర్చింది. అప్పట్లో ఈ రోడ్డుపై ఉన్న గుంతల్లో పడుతూలేస్తూ వెళ్లిన జనం ఇప్పుడు సాఫీగా సాగిపోతున్నారు. కూటమి సర్కారుకు కృతజ్ఞతలు చెబుతున్నారు. గుంటూరు నగరంలో ఏటీ అగ్రహారం ప్రధాన రహదారి ప్రస్తుతం అద్దంలా మారింది.

హైదరాబాద్, ఒంగోలు జాతీయ రహదారి నుంచి గుంటూరులోని పలు కాలనీలకు వెళ్ళడానికి ఇదే ప్రధాన మార్గం. మరమ్మతులు, విస్తరణ పనులను అప్పట్లో ఓ కాంట్రక్టరుకు అప్పగించింది. అయితే, నిధులు మంజూరు చేయకపోవడంతో కాంట్రాక్టర్ నిర్మాణ పనులు ఆపేశారు. మరమ్మతు పనుల కోసం తవ్విన గుంతలను అలాగే వదిలేశారు. దీంతో వాహనదారుల కష్టాలు రెట్టింపయ్యాయి. సుమారు 1.6 కిలోమీటర్ల మేర ఉన్న ఈ రోడ్డు మీద గుంతల కారణంగా చాలా మంది ఆసుపత్రి పాలయ్యారు. ఈ విషయంపై ప్రభుత్వాన్ని నిలదీసేందుకు జనం ఆందోళనలు చేశారు. అయినప్పటికీ జగన్ సర్కారు ఈ విషయాన్ని పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక అగ్రహారం రోడ్డు నిర్మాణానికి ప్రాధాన్యమిచ్చింది. రూ.3 కోట్లతో రోడ్డును అద్దంలా మార్చేసింది. మధ్యలో డివైడర్‌నూ నిర్మించి నగరవాసుల కష్టాలకు ముగింపు పలికింది.

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

## వాణిజ్య యుద్ధం తప్పదా....

అమెరికా కొత్త అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్ కెనడా, మెక్సికో, చైనాపై సుంకాలు విధించడంతో ఆయా దేశాలు దీటుగా స్పందిస్తున్నాయికెనడా, మెక్సికో నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై 25 శాతం, చైనాపై అదనంగా 10 శాతం సుంకం విధిస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇటీవల నిర్ణయం తీసుకున్నారు.దీంతో కెనడా ప్రధాన మంత్రి జస్టిన్ ట్రూడో అమెరికా వస్తువులపై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. అమెరికా సుంకాలకు సిద్ధంగా ఉన్నామని ట్రూడో చెప్పారు.మరోవైపు మెక్సికో, చైనా కూడా అమెరికా ప్రభుత్వ నిర్ణయానికి దీటుగా అవసరమైన చర్యలు తీసుకుంటామని ప్రకటించాయి.వ్యవస్థ, ధరలపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుందని ట్రూడో అభిప్రాయపడ్డారుకెనడాకు సంబంధించిన చాలా వస్తువులపై 25 శాతం సుంకం విధించనున్నట్లు అమెరికా ధృవీకరించింది. ఇంధనంపై 10 శాతం సుంకం కూడా విధిస్తున్నారు, ఫిబ్రవరి 4 నుంచి ఇవి అమలులోకి రానున్నాయి.కెనడా, మెక్సికో సరిహద్దుల నుంచి అమెరికాకు ఫెంటానిల్ డ్రగ్ వస్తోందని ట్రంప్ పదే పదే ఆరోపిస్తున్నారు.ఫెంటానిల్ కారణంగా అమెరికా ఈ నిర్ణయం తీసుకుందా? అని విలేఖరులు ప్రశ్నించగా ట్రూడో స్పందిస్తూ.. అమెరికా–కెనడా సరిహద్దు 'ప్రపంచంలోని అత్యంత సురక్షితమైన, బలమైన వాటిలో ఒకటి' అన్నారు.కెనడా, మెక్సికో, చైనానుంచి అమెరికాకు దిగుమతయ్యే అన్ని రకాల వస్తువులపై సుంకాలు పెంచుతూ నిర్ణయం తీసుకోవడం ద్వారా కొత్త రకం వాణిజ్య యుద్ధానికి అగ్రరాజ్యాధిపతి డొనాల్డ్ ట్రంప్ తెరతీశారు. ఇప్పటికి సుంకాల పెంపు ఈ మూడు దేశాలకే పరిమితమైనా, రాగల కాలంలో భారత్‌తోపాటు మరికొన్ని దేశాలకూ వర్తింపజేసే ప్రమాదం కనబడుతోంది. అధ్యక్షపదవిలోకి వచ్చీరాగానే కొలంబియాపై సుంకాల మోత మోగించిన ట్రంప్, ఆ తర్వాత తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నారు. ఇప్పుడు చిరకాలంగా తమతో వాణిజ్య భాగస్వాములుగా కొనసాగుతున్న మెక్సికో అండ్ కో పై ముందూవెనకా ఆలోచించకుండా సుంకాలు విధించడంతో అమెరికా వాణిజ్య విధానం విమర్శలకు గురవుతోంది. సుంకాల విధింపునకు ట్రంప్ చెబుతున్న కారణాలు వాణిజ్యానికి సంబంధం లేనివే కావడం గమనార్హం.కెనడా, మెక్సికో దేశాలు అక్రమ వలసలను అరికట్టటం లేదని, నిషేధిత ఫెంటానిల్ మాదకద్రవ్యం అమెరికాలోకి అక్రమంగా తరలిస్తున్న ముఠాలకు చైనా ముకుతాడు వేయడం లేదన్నవి ట్రంప్ చెబుతున్న కారణాలు. కెనడా, మెక్సికోలు అమెరికాకు దీర్ఘకాలిక మిత్రదేశాలు మాత్రమే కాదు, అమెరికాకు జరిగే ఎగుమతుల్లో చైనా తర్వాత ఈ రెండింటిదే సింహభాగం. ఈ దేశాలనుంచి తాము దిగుమతి చేసుకునే ఉత్పత్తులపై 25 శాతం చొప్పున సుంకాలు విధించిన ట్రంప్, చైనా ఉత్పత్తులపై 10 శాతం సుంకాలు వడ్డించారు. పైగా, సుంకాల విధింపునకు జాతీయ ఆర్థిక అత్యయిక స్థితిని విధించడం గమనార్హం. అమెరికాకు అక్రమంగా వలస వచ్చినవారి వల్ల స్వదేశీయుల ప్రయోజనాలు దెబ్బతింటున్న మాట వాస్తవం. అలాగే చైనానుంచి అక్రమ మార్గంలో వస్తున్న ఫెంటానిల్ కారణంగా అమెరికన్ యువత ప్రాణాలమీదకు తెచ్చుకుంటోందన్న ఆయన ఆక్రోశం కూడా అర్థం చేసుకోదగినదే. అయితే, చర్చల ద్వారా పరిష్కరించుకుంటే సమసిపోయే ఈ సమస్యలను భూతద్దంలోంచి చూడటమే ట్రంప్ చేస్తున్న పొరబాటు. తాను అధికారంలోకి వచ్చాక నిత్యావసర ధరలు, వాహనాలు, చమురు ధరలను భూమార్గం పట్టిస్తానంటూ నమ్మబలికిన ట్రంప్, ఇప్పుడు అందుకు విరుద్ధంగా ప్రవర్తిస్తూండటమే విచిత్రం.సుంకాల పెంపువల్ల అక్రమ వలసలు ఏమాత్రం తగ్గుతాయో, ఫెంటానిల్ అక్రమ రవాణాకు ఏమేరకు ముకుతాడు పడుతుందో తెలియదుగానీ, ట్రంప్ మొదలుపెట్టిన వాణిజ్య యుద్ధం వికటిస్తే, ధరలు భారీగా పెరిగి, ద్రవ్యోల్బణానికి దారితీసే ప్రమాదం లేకపోలేదు. ట్రంప్ నిర్ణయం వల్ల ప్రస్తుతం 2.9 శాతంగా ఉన్న ద్రవ్యోల్బణం మరో 0.4 శాతం పెరిగే ప్రమాదం ఉందని ఆర్థికవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అమెరికన్లను రక్షించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెబుతూనే, వారు కొంత ఇబ్బంది పడే అవకాశాలు లేకపోలేదని అగ్రరాజ్యాధినేత స్వయంగా అంగీకరించడం గమనార్హం. తమ దేశం అన్ని రంగాల్లోనూ స్వయం సమృద్ధమనే ధీమాతో ఆయన ఉన్నట్లుగా కనబడుతోంది. కానీ, పేరుకు అగ్రరాజ్యమే అయినా చమురు సహా పలు ఉత్పత్తుల కోసం అగ్రరాజ్యం అనేక దేశాలపై ఆధారపడుతోందన్నది తోసిపుచ్చలేని నిజం. చర్చల ద్వారానే సమస్యలను పరిష్కరించుకోవడం ప్రజాస్వామిక దేశాలు అనుసరించే ప్రాథమిక సూత్రం. అయితే డొనాల్డ్ ట్రంప్‌కు చర్చలపై అంతగా నమ్మకం ఉన్నట్లు కనబడదు. దూకుడుగా ప్రవర్తించడం.బెదిరింపుల ద్వారా, ఆంక్షలు విధించి కట్టడి చేయడంద్వారా ఎదుటివారిని దారికి తెచ్చుకోవాలన్నది ఆయన సిద్ధాంతం. తాను అధికారంలోకి రాకముందే యుద్ధానికి ముగింపు పలకాలంటూ ఇజ్రాయెల్, హమాస్‌లను హెచ్చరించడాన్ని ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు. సుంకాల పెంపుపై ప్రపంచ వాణిజ్య సంస్థకు ఫిర్యాదు చేస్తామని చైనా హెచ్చరించింది. అయితే ప్రపంచ ఆరోగ్య సంస్థనే ఖాతరు చేయని ట్రంప్, డబ్ల్యుటిఒ ఆదేశాలను శిరోధార్యంగా భావిస్తారని అనుకోలేం. ఈ సందర్భంగా మిన్నెసోటా గవర్నర్ అమీ క్లోబుచర్ అన్న మాటలు ప్రస్తావనార్హం. 'ట్రంప్ వచ్చాక గందరగోళం పెరిగింది. అవినీతి పెరిగింది. కోడిగుడ్ల ధరలు సైతం పెరిగాయి.ఇప్పుడు అమెరికా ఆర్థిక వ్యవస్థకు కావలసింది ఇది కాదు. ఉలిని వాడటానికి బదులు ఆయన పెద్ద సుత్తిని వాడుతున్నారు' అంటూ చేసిన వ్యాఖ్యల్లో వాస్తవం లేకపోలేదు. గోటితో పోయేదానికి ట్రంప్ గొడ్డలి వరకూ తీసుకువెళ్తున్నారు. అమెరికా ఉత్పత్తులపై భారత్ భారీ సుంకాలు విధిస్తోందంటూ ట్రంప్ ఇప్పటికే పలుమార్లు ఆగ్రహం వ్యక్తం చేసిన నేపథ్యంలో భారత్ కొన్ని ఉత్పత్తులపై సుంకాలు తగ్గించడం ద్వారా నష్టనివారణ చర్యలు చేపట్టింది. వచ్చే నెలలో అమెరికాలో పర్యటించనున్న ప్రధాని మోడీ.. ట్రంప్‌తో జరిపే ద్వైపాక్షిక చర్చలలో సుంకాల పెంపు సమస్యతోపాటు అగ్రరాజ్యంతో బంధాన్ని మరింత బలోపేతం చేసుకునే దిశగా ముందడుగు వేయాలి.

# ఎముకలు బలంగా ఉండాలంటే.. వీటిని తీసుకోవాలి!



వయసు మీద పడుతున్న కొద్దీ ఎముకలు సహజంగా బలహీనపడుతుంటాయి. దీంతో ఫ్రాక్చర్లు, ఆస్టియోపోరోసిస్, ఇతర సమస్యల బారిన పడే రిస్క్ పెరుగుతుంది. కానీ, వయసు పెరుగుతున్నా, వృద్ధాప్యంలోకి అడుగు పెట్టినా ఎముకలు దృఢంగా ఉండాలంటే అందుకు కొన్ని చర్యలు తీసుకోవాలి.

**క్యాల్షియం**

ఎముకలకు తగినంత క్యాల్షియం అందేలా చూసుకోవాలి. ఇందుకోసం క్యాల్షియం తగినంత ఉండే పదార్థాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. పాలు, పెరుగు, చీజ్, క్యాబేజీ, బ్రొక్కోలీ, నట్స్, సీడ్స్ తీసుకోవాలి. 50 ఏళ్లు దాటిన వారు రోజు మొత్తం మీద 1000 నుంచి 2000 మిల్లీ గ్రాముల క్యాల్షియం అందేలా చూసుకోవాలి. అది సాధ్యం కాకపోతే వైద్యుల సూచనతో క్యాల్షియం సప్లిమెంట్ తీసుకోవచ్చు.

**విటమిన్ డీ**

క్యాల్షియం మన ఎముకలకు సరిగ్గా పట్టాలంటే అందుకు విటమిన్ డీ లోటు ఉండకూడదు. సూర్యోదయం, సూర్యాస్తమయం సమయాల్లో సూర్యరశ్మి పడేలా చూసుకుంటే మన శరీరంలో విటమిన్ డీ తయారవుతుంది. చేపలు, గుడ్డు పచ్చసొన, డైరీ ఉత్పత్తుల్లోనూ విటమిన్ డీ ఉంటుంది.

**వ్యాయామాలు**

రోజువారీగా శారీరక వ్యాయామాలు చేయాల్సి ఉంటుంది. అప్పుడే ఎముకలు బలంగా ఉంటాయి. నడక, జాగింగ్, డ్యాన్స్, బరువులు ఎత్తడం వంటి వన్నీ ఎముకల సామర్థ్యాన్ని పెంచుతాయి. రన్నింగ్, బ్రిస్క్ వాక్ కూడా చేసుకోవచ్చు.

**వీటికి దూరం**

పొగతాగే అలవాటు, మద్యపాన సేవనం కూడా ఎముకల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. పొగతాగడం ఎముకల సాంద్రతను తగ్గిస్తుంది. మన శరీరం క్యాల్షియంను గ్రహించే సామర్థ్యాన్ని మద్యపానం దెబ్బతీస్తుంది.

**పరీక్షలు**

ఎముకల సాంద్రత ఏ మేరకు ఉందో చెప్పే బోన్ డెన్సిటీ టెస్టింగ్ చేయించుకోవాల్సి రావచ్చు. ఎక్స్ రే, స్కాన్ కూడా తీసుకోవాల్సి ఉంటుంది. దీని ద్వారా నష్టం జరగకముందే నివారణ చర్యలు తీసుకోవచ్చు.

# ఈ అలవాట్లు ఉంటే.. మీకు కచ్చితంగా షుగర్ వస్తుంది



ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు పెద్దలు.. ఈ ఆధునికి యుగంలో మన ఆహారపు అలవాట్లు మనకు చాలా రోగాలను తెచ్చిపెడుతున్నాయి. అందులో ఎక్కువ మందికి డయాబెటిస్? సమస్య. చాలా మంది డయాబెటిస్ సమస్యతో బాధ పడుతున్నారు. అటువంటి వాళ్లు ఆహారం విషయంలో ఎంత జాగ్రత్తగా ఉంటే మంచిది. ఎంత జాగ్రత్తగా ఉంటే ఆరోగ్యం అంత బాగుంటుంది. నిజంగా మనం తీసుకునే ఆహారాన్ని బట్టి మన ఆరోగ్యం మన మొత్తం ఆరోగ్యం మరియు శ్రేయస్సులో ఆహారపు అలవాట్లు కీలక పాత్ర పోషిస్తాయి. ప్రతి ఒక్కరి ఆహార అవసరాలు మరియు ప్రాధాన్యతలు భిన్నంగా ఉంటాయి ..మధుమేహం అదుపులో ఉండాలంటే పాటించవలసిన ఆహార నియమాలను ఇప్పుడు చూద్దాం. . .

**అధిక చక్కెర ఎంత హాని తెలుసా**

చక్కెర అధికంగా ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవడం వల్ల తృణధాన్యాలు, పండ్లు, కూరగాయలు వంటి ప్రయోజనకరమైన ఆహారాల వినియోగం తగ్గిపోతుంది. ఇవన్నీ శరీరానికి అవసరమైన కీలకమైన ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు, ఇతర ముఖ్యమైన పోషకాలకు ముఖ్యమైన మూలాలు. అధిక చక్కెర వినియోగం టైప్ 2 మధుమేహం పెరుగుతుంది.

**ప్రాసెస్ చేయబడిన కార్బోహైడ్రేట్లు**

కార్బొహైడ్రేడ్లు శక్తిని ఇస్తాయి. వీటిని తక్కువ నీటితో జీర్ణం చేసుకోవచ్చు. తెల్ల రొట్టె, తెల్ల బియ్యం పాస్తా శుద్ధి చేసిన ధాన్యాలు సులభంగా జీర్ణమవుతాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిని పెంచుతాయి.

**ఫైబర్ లేకపోవడం**

ఫైబర్ లేకపోవడం వల్ల, శరీరంలో అనేక రకాల సమస్యలు పెరుగుతాయి. ఎందుకంటే ఫైబర్ తగినంత మొత్తంలో తీసుకోకపోతే, ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలతో పాటు డయాబెటిక్ కూడా పెరుగుతుంది. తృణధాన్యాలు, పండ్లు, కూరగాయలు , చిక్కుడులో ఫైబర్ అధికంగా ఉంటుంది. డైటరీ ఫైబర్ లేని ఆహారం వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థిరంగా ఉండదు, దీని వలన ఇన్సులిన్ సెన్సిటివిటీ పెరుగుతుంది . రక్తంలో చక్కెర స్థాయిలు ఫైబర్ ద్వారా బాగా నియంత్రించబడతాయి.

**అనారోగ్య కొవ్వులు**

కొవ్వు ఉన్న పదార్థాలు తీసుకోవడం వల్ల టైప్ 2 డయాబెటిస్ వృద్ధి చెందుతుంది. ప్రాసెస్ చేయబడిన , వేయించిన ఆహార పదార్థాలతో పాటు పాల ఉత్పత్తులలో అధిక కొవ్వు ఉంటుంది. వీటిని తీసుకోవం వల్ల ఊబకాయం పెరిగి.. ఇన్సులిన్ తగ్గుతుంది.

**అతిగా తినడం**

క్రమం తప్పకుండా అధికంగా తినడం వల్ల బరువు పెరుగుట మరియు ఊబకాయం ఏర్పడుతుంది., ఇది టైప్ 2 డయాబెటిస్‌కు ముఖ్యమైన ప్రమాద కారకాలు.

**భోజనం వేళలు పాటించకపోవడం**

భోజన వేళలు కూడా పాటించాలి. ఆహారపు అలవాట్లు మారితే రక్తంలో చక్కెర నియంత్రణను దెబ్బతీస్తుంది.

మీరు ఆకలితో అలమటిస్తున్న సందర్భంలో మానసిక కల్లోలం మరియు చికాకు కలిగించే వైఖరి చాలా సాధారణం. మీ శరీరంలో బ్లడ్ షుగర్ స్థాయి తక్కువగా ఉండటం వల్ల, మీరు త్వరగా చికాకు పడతారు. మీరు దీన్ని అలవాటు చేసుకుంటే లక్షణాలు తీవ్రమవుతాయి. మీరు మరింత ఒత్తిడికి గురవుతారు మరియు నిర్ణయాలు తీసుకోవడంలో ఇబ్బందులను ఎదుర్కొంటారు

**ఫాస్ట్ ఫుడ్స్**

ఫాస్ట్ ఫుడ్స్ తరచుగా తీసుకోవడం వల్ల బరువు పెరగడంతో పాటు , ఇన్సులిన్ తగ్గిపోతుంది. దీని వలన మధుమేహం వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది, వీటిలో అనారోగ్యకరమైన కొవ్వులు, చక్కెరలు, సోడియం అధికంగా ఉంటాయి.

# గుండెకు ఇవి పెద్ద శత్రువులు!

అధిక రక్తపోటుతో అధిక ముప్పు

పొగతాగడం, మద్యపానం అలవాట్లతోనూ నష్టమే

చురుకైన జీవనశైలితో సానుకూల ఫలితాలు



కరోనరీ హార్ట్ డిసీజ్ అనేది గుండె పోటుకు ఎక్కువగా కారణమవుతుంది. నిజానికి గుండె జబ్బులకు కారణం అయ్యే వాటి నియంత్రణ మన చేతుల్లోనే ఉంటుంది. చాలా మంది దీనిపై శ్రద్ధ లేక గుండె జబ్బులు పెరిగిపోయేలా చేసుకుంటారు. ఎక్కువ మందిలో గుండె జబ్బులకు కారణమవుతున్న ఐదు రిస్క్ అంశాలను పరిశీలించినట్టయితే..

**అధిక రక్తపోటు**

గుండె జబ్బులకు అధిక రక్తపోటు అతిపెద్ద ముప్పు కాగలదు. హార్ట్ ఎటాక్ బాధితులకు చికిత్స చేసే వైద్యులు చెప్పేది ఇదే. ధమనుల ద్వారా రక్తం ప్రవహించే సమయంలో పడే ఒత్తిడే రక్తపోటు. అధిక రక్తపోటు ఉంటే అది గుండె పైనే కాదు, మూత్రపిండాలు, మెదడు, ఇతర అవయాలపైనా చూపుతుంది. వైద్యులు సూచించిన ఔషధాలు తీసుకుంటూ, జీవనశైలిలో మార్పులు చేసుకోవడం ద్వారా రక్తపోటును అదుపులో పెట్టుకోవచ్చు.

**ఆహారం**

అనారోగ్యానికి దారితీసే ఆహారానికి దూరంగా ఉండాలి. అధిక చక్కెరలు, సోడియం కొలెస్ట్రాల్ ను పెంచుతాయి. ధమనుల గోడల్లో కొలెస్ట్రాల్ చేరిపోతుంది. రక్తనాళాల గోడలు కుచించుకుపోతాయి. దీంతో రక్త ప్రవాహం సాఫీగా సాగదు. ఫలితంగా హార్ట్ ఎటాక్ రిస్క్ పెరుగుతుంది.

**మద్యపానం**

రోజులో మూడు కంటే ఎక్కువ డ్రింక్ లు (ఆల్కహాల్/5 శాతం ఆల్కహాల్) తాగడం వల్ల కూడా హాని జరుగుతుంది. రక్తపోటు పెరుగుతుంది. దీనివల్ల గుండెపై ముప్పు పెరిగిపోతుంది. గుండె కండరాలపై ఒత్తిడి పడి గుండె జబ్బులకు కారణమవుతుంది.

**చలనం లేని జీవనం**

జీవనశైలి నిశ్చలంగా ఉండకూడదు. చురుగ్గా ఉండాలి. ఎలాంటి అనారోగ్యం లేకపోయినా సరే, శారీరక వ్యాయామం లోపించడం వల్ల గుండె జబ్బులకు దారితీస్తుంది. అధిక రక్తపోటు, మధుమేహం, చెడు కొలెస్ట్రాల్ సమస్యలు పలకరిస్తాయి.

**పొగతాగడం**

గుండెకు పొగతాడం కూడా ముప్పు తెచ్చి పెడుతుంది. సిగరెట్ లోని రసాయనాలు రక్తం మందమయ్యేలా చేస్తాయి. దీంతో క్లాట్స్ ఏర్పడతాయి. దీనివల్ల రక్త సరఫరా తగ్గుతుంది. దీంతో గుండె జబ్బుల రిస్క్ పెరిగిపోతుంది.

# అనీల్ కోసం కోట్ల సూట్ కేసులతో నిర్మాతలు!



యంగ్ డైరెక్టర్ అనీల్ రావిపూడి ఇప్పుడు ఫుల్ ఫాంలో ఉన్న సంగతి తెలిసిందే. కమర్షియల్ సినిమాకి కేరాఫ్ అడ్రస్ గా మారిపోయాడు. నిర్మాతలకు డబ్బులొచ్చే సినిమా తీయాలంటే అది అనీల్ రావిపూడికి మాత్రమే చేతనవుతుందని మరోసారి సంక్రాంతికి వస్తున్నాంతో ప్రూవ్ చేసాడు. 300 కోట్లకు పైగా రీజనల్ మార్కెట్ లోనే రాబట్టింది. దీంతో ఈ సినిమా నిర్మాత, డిస్ట్రిబ్యూటర్, ఎగ్జిబిటర్, బయ్యర్ అంతా ఎంతో సంతోషంగా ఉన్నారు. సినిమాకు భారీ లాభాలు రావడంతో తమ కష్టాలన్నీ తిరపోయాయని చెప్పిన వాళ్లెంతో మంది. సినిమా పంపిణీదారుల్ని అందర్ని ఇలా తెరపైకి తేవడం అన్నది చాలా కాలం తర్వాత జరిగింది. పాత రోజుల్లో ఇలాంటి వాతావరణం కనిపించేది. మళ్లీ సంక్రాంతి విజయంతో అదే వారాణన్ని రాజుగారు చూపించారు. దీనంతటికి కారణం ఎవరు? అంటే అనీల్ రావిపూడి. మరి ఇప్పుడు అనీల్ రావిపూడి క్రేజ్ ఎలా ఉందో? తెలిస్తే దిమ్మ తిరిగి పోతుంది. అనీల్ తో సినిమా చేయాలని నిర్మాతలంతా పోటీ పడుతున్నారట. అడ్వాన్సులు ఇవ్వడానికి అనీల్ ఇంటి ముందు క్యూ కడుతున్నారట. ఓ పేరున్న నిర్మాత అయితే ఏకంగా 50 కోట్లు తెచ్చాడట. మా బ్యానర్లో ఎప్పుడైనా సినిమా తీయండి...ప్రస్తుతానికి ఈ అమౌంట్ ఉంచండని ఇవ్వబోయే ప్రయత్నం చేసాడుట. కానీ అనీల్ తిరస్కరించి తప్పకుండా చేస్తానని, కానీ డబ్బు మాత్రం తీసుకోని తిప్పి పంపించాడట. అలా ఉంది ఇండస్ట్రీలో అనీల్ రావిపూడి డిమాండ్. తక్కువ బడ్జెట్ లో సినిమా తీయడమే కాదు...దాన్ని జనాల్లోకి ఎలా తీసుకెళ్లాడో కూడా అనీల్ వద్ద ప్రత్యేకమైన స్ట్రాటజీ ఉంటుంది. తాను దర్శకుడు అయిన నాటి నుంచి ప్రతీ సినిమా రిలీజ్ సమయంలో నిర్మాతకు పబ్లిసిటీ ఖర్చులు తగ్గిస్తున్నాడు? అంటే కారణం అనీల్ స్ట్రాటజీనే.



**మౌని రాయ్ యొక్క ఫ్యాషన్ ప్రభావం హృదయాలను ఆకర్షిస్తోంది**



**సిద్ధికా శర్మ ఫ్యాషన్ చాలా బాగుంది, ఇది నిర్వహించడానికి చాలా వేడిగా ఉంది**

# 'విశ్వంభర'తో మెగా ఫ్యాన్స్‌లో అసహనం...!



మెగాస్టార్ చిరంజీవి 'విశ్వంభర' సినిమా కోసం ఫ్యాన్స్‌తో పాటు రెగ్యులర్ ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. విశ్వంభర సినిమాను గత ఏడాది ప్రారంభించిన సమయంలో 2025 సంక్రాంతికి ఖచ్చితంగా విడుదల చేస్తామనే ధీమా వ్యక్తం చేశారు. కానీ సినిమా వీఎఫ్ఎక్స్ వర్క్ పూర్తి కానందున సినిమాను 2025 సమ్మర్‌లో విడుదల చేస్తామంటూ ప్రనకటించారు. కానీ ఇప్పటి వరకు విడుదలకు సంబంధించి ఎలాంటి అప్‌డేట్ ఇవ్వడం లేదు. మే నెలలో సినిమాను విడుదల చేయాలని భావించినా సాధ్యం అయ్యేలా లేదు. ఇప్పటికే విశ్వంభర సినిమా షూటింగ్ పూర్తి అయిందనే వార్తలు వస్తున్నాయి. షూటింగ్ పూర్తి చేసి వీఎఫ్ఎక్స్ వర్క్ విషయంలో మేకర్స్ కిందా మీదా పడుతున్నారు. విశ్వంభర టీజర్ వీఎఫ్ఎక్స్ విషయంలో తీవ్ర స్థాయిలో విమర్శలు వచ్చాయి. అందుకే వీఎఫ్ఎక్స్ విషయంలో అదనపు జాగ్రత్తలు తీసుకోవాలనే ఉద్దేశంతో మేకర్స్ సమయం తీసుకుంటున్నారని తెలుస్తోంది. హాలీవుడ్ సినిమాలకు వర్క్ చేసిన వీఎఫ్ఎక్స్ టీంను ఈ సినిమా కోసం రంగంలోకి దించారట. బడ్జెట్ పెరగడంతో పాటు సమయం కూడా దాదాపు నాలుగు నుంచి ఆరు నెలలు అధికంగా పట్టే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. దాంతో సినిమా మే నెలలో విడుదల కాకపోవచ్చు అంటున్నారు. విశ్వంభర సినిమాతో చిరంజీవి కచ్చితంగా ఒక పక్కా కమర్షియల్ సక్సెస్‌ను దక్కించుకునే అవకాశాలు ఉన్నాయని మెగా ఫ్యాన్స్‌తో పాటు అంతా నమ్మకంగా ఉన్నారు. బింబిసార సినిమాను డీసెంట్ హిట్ చేసిన దర్శకుడు వశిష్ట ఈ సినిమాతో మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంటాడా అనేది చూడాలి. ప్రస్తుతం ఈ సినిమా వీఎఫ్ఎక్స్ వర్క్ జరుగుతుందని, త్వరలోనే సినిమా విడుదలకు సంబంధించిన డేట్‌ను ప్రకటిస్తామని ఆ మధ్య నిర్మాతలు చెప్పారు. కానీ ఇప్పటి వరకు విడుదల విషయంలో ఎలాంటి క్లారిటీ ఇవ్వక పోవడంతో ఫ్యాన్స్‌లో అసహనం మొదలు అయ్యే అవకాశాలు ఉన్నాయి.